





# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 16 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 27 శనివారం ఏప్రియల్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -16 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 27 SATURDAY APRIL 2024 | PAGES : 8 | Rs :2-00


## ఏపీలో ఆ నాలుగు నియోజకవర్గాల పై ప్రధాని మోదీ గురి..!

అమరావతి ఏపీలో ఎన్నికల పైన ప్రధాని మోదీ ఫోకస్ చేసారు. మూడు పార్టీల కూటమి ప్రచారం, పోలింగ్ సరళి పైన ఆరా తీసినట్లు తెలుస్తోంది. బీజేపీ పోటీ చేస్తున్న నియోజకవర్గాల పైన పూర్తి సమాచారం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఏపీలో ప్రధాని ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. మే నెల 3, 4 తేదీల్లో ఆయన ఏపీ లో పర్యటిస్తారు. షెడ్యూల్ లో భాగంగా ప్రధాని మోదీ నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాల పైన గురి పెట్టారు. అక్కడే ప్రచారానికి నిర్ణయించారు.

ఏపీలో బీజేపీ లెక్కలు : కూటమి పొత్తుల లెక్కల్లో భాగంగా ఏపీలో బీజేపీకి 6 ఎంపీ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. దీంతో, బీజేపీ పోటీ చేస్తున్న ఎంపీ స్థానాల్లో పార్టీ గెలుపు అవకాశాల పైన అధినాయకత్వం ఆరా తీసింది. ప్రధాని మోదీ, అమిత్ షా ఏపీలో ప్రచార షెడ్యూల్ ఖరారైంది. కూటమి పొత్తు ఖాయమైన తరువాత ప్రధాని మోదీ మార్చి 17న చిల కలూరిపేటలో జరిగిన సభలో పాల్గొన్నారు. మే 11వ తేదీతో ఏపీలో ఎన్నికల ప్రచారం ముగియనుంది. దీంతో..తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం కోసం ప్రధాని మోదీ మే 3,4 తేదీలను ఖరారు చేసారు.

మోదీ ప్రచార సభలు : ప్రధాని ప్రచార సభలు, రోడ్ షోలు బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్న ప్రాంతాల్లోనే ఖరారు చేసారు. బీజేపీ ఏపీ నుంచి పార్లమెంట్ లో ప్రాతినిధ్యం ఉండాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ప్రధాని పర్యటనలో భాగంగా మే 3వతేదీన పీలేరు, విజయవాడ పర్యటిస్తారు. పీలేరులో మధ్యాహ్నం 2.45 గంటలకు, సాయంత్రం 6.30 గంటలకు విజయవాడలో రోడ్ షో నిర్వహిస్తారు. పీలేరు మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గం. కిరణ్ ప్రస్తుతం రాజంపేట ఎంపీగా బీజేపీ



నుంచి పోటీ చేస్తున్నారు. పీలేరు నుంచి కిరణ్ సోదరుడు కిషోర్ పోటీలో ఉన్నారు. అక్కడ మెజార్టీ ఓట్లు దక్కించుకుంటే ఎంపీ స్థానం గెలిచే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఫలితంగా పీలేరులో ప్రధాని పర్యటన ఎంపిక చేసారు.

కూటమి నేతల కసరత్తు : విజయవాడలో సుజనా చౌదరి పోటీ చేస్తున్నారు. అక్కడ రోడ్ షోకు నిర్ణయించారు. 4వ తేదీన రాజమండ్రి ,అనకాపల్లి లోప్రధాని మోదీ పర్యటిస్తారు. మధ్యాహ్నం 3.45 గంటలకు రాజమండ్రి, సాయంత్రం 6 గంటలకు అనకాపల్లిలో మోదీ పర్యటించి రోడ్ షోలు నిర్వహిస్తారు. రాజమండ్రి నుంచి పురందేశ్వరి, అనకాపల్లి నుంచి సీఎం రమేష్ పోటీలో ఉన్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ప్రణాళికా బద్దంగా వ్యవహరిస్తే గెలిచే అవకాశాలు ఉంటాయని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. అయితే, నర్సాపురం పరిధిలో ప్రధాని పర్య టన లేకపోవటం పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మోదీ పర్యటన అనంతరం, కేంద్రం నుంచి మరికొందరు నేతలు ఏపీలో ప్రచారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## రూటు మార్చిన జగన్ , సర్వే ఎఫెక్ట్ - ఆ నియోజకవర్గాలపై గురి..!

అమరావతి :ఏపీ ఎన్నికల సమరం పతాక స్థాయికి చేరింది. వైసీపీ, టీడీపీ కూటమి మధ్య పోరు హెూరా హెూరీగా సాగుతోంది. జగన్ ఈ నెల 28 నుంచి మలి విడత ప్రచారం ప్రారంభించనున్నారు.శనివారం ఎన్నికల మేనిఫెస్టో విడుదలకు నిర్ణయించారు. అటు టీడీపీ కూటమి మేనిఫెస్టో పైన కసరత్తు చేస్తోంది. జగన్ తన ఎన్నికల ప్రచారంలో కొత్త రూటులో వెళ్తున్నారు. సర్వేల ఆధారంగా ప్రచారం చేయాల్సిన నియోజక వర్గాలను ఎంపిక చేసుకున్నారు.

**జగన్ ప్రచార యాత్ర** : ఈ నెల 28 నుంచి సీఎం జగన్ ప్రచార యాత్ర ప్రారంభం కానుంది. టీడీపీ కూటమి బలంగా ఉన్న నియోజకవర్గాలు, హెూరా హెూరీ పోరు కొనసాగుతున్న నియోజకవర్గాల్లో ప్రచారానికి సీఎం జగన్ డిసైడ్ అయ్యారు. దాదాపు 45 నియజకవర్గాల్లో జగన్ ప్రచార సభలు ఏర్పాటు చేస్తున్నారు. మే 11వతేదీ వరకు ప్రచారం కొనసాగనుంది. తొలి రోజున తాడిపత్రి, వెంకటగిరి, కందుకూరులో ప్రచారం చేయనున్నారు. అదే విధంగా ...29న చోడవరం, పో. గన్నవరం, పొన్నూరులో ప్రచారంలో పాల్గొననున్న సీఎం జగన్ ప్రచార సభలకు నిర్ణయించారు. మూడో రోజున కొండపి, మైదుకూరు, పీలేరు నియోకజవర్గాల్లో పర్యటించేలా జగన్ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

**45 నియోజకవర్గాల పై గురి** : మే 1వ తేదీన బొబ్బిలి, పాయకరావు పేట, ఏలూరులో జగన్ ప్రచారం కొనసాగనుంది. ఏపీలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపు అవకాశాల పైన జగన్ ఏడు రకాల సర్వేలు చేయిస్తున్నారు. ఆ నివేదక ల ఆధారంగా ఇప్పుడు తన ప్రచారం చేయాల్సిన నియోజకవర్గాల పైన అంచనాకు వచ్చారు. రాయలసీమలో వైసీపీ బలంగా ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. టీడీపీ కూటమి తో హెూరా హెూరీగా



ఉన్న 12 నియోజకవర్గాలను జగన్ సర్వేల ద్వారా గుర్తించారు. ఆ నియోజకవర్గాల్లో ప్రచారం తో పాటుగా ఓటింగ్ పైన అభ్యర్దులను జగన్ దిశా నిర్దేశం చేయనున్నారు. బస్సు యాత్ర సమయంలోనే పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా పోటీలో ఉన్న అభ్యర్దులను జగన్ కీలక సూచనలు చేసారు.

**సర్వే నివేదికల ఆధారంగా** : రోజు రోజుకీ వస్తున్న నివేదికలు...నియోజకవర్గాల్లో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా ఇప్పుడు జగన్ ప్రచారం పైన ఫోకస్ చేసారు. రేపు మేనిఫెస్టోలోనూ కీలక అంశాలను ప్రకటించే అవకాశం ఉంది. మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను జనాలకు వివరిస్తూ ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యారు. ఇక..స్థానికంగా సామాజిక సమీకరణాలు..ప్రత్యర్ధి పార్టీల వ్యూహాలకు అనుగుణంగా కౌంటర్ స్ట్రాటజీ అమలు పైన జగన్ మార్గనిర్దేశం చేయనున్నారు. గోదావరి జిల్లాల్లో ప్రచారం చివరి మూడు రోజులు కేటాయించాలని జగన్ నిర్ణయించారు. ఇప్పటికే ప్రత్యేకంగా ఎంపిక చేసిన టీం ఆపరేషన గోదావరి అమలు చేస్తోరి. దీంతో...జగన్ మేనిఫెస్టో..ప్రచార సరళి పైన ఆసక్తి కొనసాగుతోంది.

## ఏపీ డీజీపీని బదిలీచేయండి

### ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు



అమరావతి. : ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని బదిలీ చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో బీజేపీ నేతలు మరోమారు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లు పొలిటికల్ సర్వీసు అధికారులుగా మారిపోయారని బీజేపీ సీనియర్ నేత భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీల నేతలపై దాడులు జరుగుతున్నా, శాంతిభద్రతల్లో వైఫల్యం ఉన్నా డీజీపీ పట్టించుకోవటం లేదన్నా రు. డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని తప్పించాలని ఇప్పటికే రెండు సార్లు ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల జారీలో ఎన్నికల అధికారులు నిబంధనలు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న 10లక్షల మందికి పోస్టల్ ఓట్లు ఉన్నా కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా ఈ సదుపాయాన్ని వినియోగించుకోనివ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టి పోస్టల్ బ్యాలెట్ల నమోదుకు సమయం పెంచాలని విజ్ఞప్తి చేశారు.

## ఐదు సంక్రాంతులొచ్చాయి.. జాబ్ క్యాలెండర్ ఏది?: వైఎస్ షర్మిల



తిరువూరు: ప్రత్యేక హెూదా ఎంత ముఖ్యమో సీఎం జగన్‌కు తెలియదా? అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. కృష్ణా జిల్లా తిరువూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు."ప్రత్యేక హెూదా వస్తే ఎన్ని ఉద్యోగాలు వస్తాయో తెలియదా? ఐదేళ్లయింది దాని ఊసే లేదు. మన బిడ్డల భవిష్యత్తుపై జగన్ ఆలోచించట్లేదు. మూడు రాజధానులన్నారు.. ఒక్కటీ లేకుండా చేశారు. రాష్ట్రానికి రాజధాని ఏదంటే చెప్పలేని పరిస్థితిని తీసుకొచ్చారు. మీ చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధంతో సరైన వ్యక్తిని గెలిపించాలి. ప్రజలు వైకాపాను నమ్మితే నట్టేట ముంచారు.జగన్ పాలనలో రైతులంతా అప్పులపాలయ్యారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అన్నారు.. ఏమైంది? ఒక్క ఏడాదైనా రైతుల కోసం రూ.3 వేల కోట్లు పక్కన పెట్టారా? పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పరిస్థితీ లేదు. సంక్రాంతి వచ్చినప్పుడల్లా జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైంది? ఐదు సంక్రాంతులొచ్చాయి.. జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదు. ఐదేళ్లు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇప్పుడు మేల్కొంటారా? కుంభకర్ణుడైనా 6 నెలలకు లేస్తారు.. జగన్ ప్రభుత్వం ఎందుకు మేల్కొనలేదు? ఎన్నికలు దగ్గరపడుతుంటే ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారు. ఇప్పుడు సిద్ధమంటూ వస్తున్నారెందుకు? ఓడిపోవడానికి సిద్ధమేమో. సంపూర్ణ మద్యపాన నిషేధమన్నారు.. కానీ సర్కారే అమ్ముతోంది. నాసిరకం మద్యం తాగి కిడ్నీలు పాడైపోయి చనిపోతున్నారు" అని షర్మిల విమర్శించారు.

## జగన్ బ్యాండేజీ సంగతి డాక్టర్లు చూసుకుంటారు



విశాఖపట్నం: విమర్శలు చేసేటప్పుడు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సంయమనం పాటించాలని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆమె ఒక పార్టీలో ఉన్నారని, దాని ప్రకారం మాట్లాడుతున్నారన్నారు.విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమపై ఆధారపడే ప్రభుత్వం కేంద్రంలో రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. "ఆమె ఇటీవల వరకు సీఎం జగన్‌కు చెల్లి.. ఇప్పుడు ప్రత్యర్థి పార్టీకి నాయకురాలు.ఇక చెల్లి, అన్న.. అనుబంధాలు ఎక్కడ ఉంటాయి?" అని బొత్స వ్యాఖ్యానించారు. తలకు పెట్టిన బ్యాండేజీ తీసేయాలంటూ జగన్‌కు.. వివేకా కుమార్తె సునీత ఇచ్చిన సలహాపైనా బొత్స స్పందించారు. బ్యాండేజీ ఉంచాలా.. తీసేయాలా.. అనేది డాక్టర్లు చూసుకుంటారని వ్యాఖ్యానించారు.

## కొడాలి నాని నామినేషన్‌పై వివాదం.. ఆర్వో నిర్ణయంపై ఉత్కంఠ



గుడివాడ: కృష్ణా జిల్లా గుడివాడ అసెంబ్లీ వైకాపా అభ్యర్థి, మాజీ మంత్రి కొడాలి నాని నామినేషన్‌పై వివాదం ఏర్పడింది. నామినేషన్ పత్రాల్లో తప్పుడు సమాచారం చేర్చారంటూ రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కు తెదేపా నేతలు ఫిర్యాదు చేశారు.మున్సిపల్ కార్యాలయాన్ని క్యాంపు కార్యాలయంగా వినియోగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. భవనాన్ని అద్దెకిచ్చినట్లు అధికారులు పేర్కొన్న పత్రాలను దీనికి జత చేశారు. తప్పుడు సమాచారమిచ్చిన నాని నామినేషన్‌ను తిరస్కరించాలని కోరారు. ఏ ప్రభుత్వ కార్యాలయాన్నీ వినియోగించలేదని కొడాలి నాని తన అఫిడవిట్‌లో పేర్కొన్న నేపథ్యంలో ఆధారాలతో తెదేపా ఫిర్యాదు చేసింది. రిటర్నింగ్ అధికారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు సమర్ధ్ యాప్



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 26 : రాష్ట్రంలో మే 13 న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటు వంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టేందుకు "సమర్థ్" మొబైల్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ యాప్ ను అన్ని జిల్లాల ఎస్పీలు, సీపీలు, సెక్టర్ ఆఫీసర్లు వినియోగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల వేళ స్మార్ట్ అండ్ క్విక్ పోలీసింగ్ కై ఈ మొబైల్ యాప్ ఎంతగానో దోహదపడుతుందని, సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాల లొకేషన్లను ఎంతో సులభంగా గుర్తించ వచ్చని, తద్వారా మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ బృందాలను తక్షణమే పంపించేందుకు అవకాశం ఉంటుందని మరియు కంట్రోల్ రూమ్ నుండే పోలీస్ బలగాల లొకేషన్ లు గూగుల్ మ్యాప్ ద్వారా ట్రాక్ చేయవచ్చనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇటు వంటి స్మార్ట్ అండ్ క్విక్ పోలీసింగ్ మొబైల్ యాప్ ను అభివృద్ధి పరచి ప్రయోగాత్మకంగా బాపట్ల జిల్లాలో వినియోగిస్తున్న బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ ని ఆయన అభినందించారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ని వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి బాపట్ల జిల్లాలో ఉపయోగిస్తున్న "సమర్థ్" మొబైల్ యాప్ విశిష్టతను, విశేషాలను వివరించారు. తమ జిల్లా ఐటి కోర్ విభాగం రూపొందించిన ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా ఈ నెల 22 వ తేదీ నుండి తమ జిల్లాలో వినియోగిస్తూ మంచి ఫలితాలను సాదిస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా పోలీస్ అధికారులు నేరుగా కాల్ చేయవచ్చని, ఒక్క నోటిఫికేషన్ ద్వారా జిల్లాలో వున్న 2000 మంది పోలీసులకు ఒకేసారి ఆదేశాల జారీ చేయవచ్చని తెలిపారు. మొబైల్ కి ఇంటర్నెట్ సిగ్నల్ లేకపోయినా నోటిఫికేషన్ ద్వారా వారికి సమాచారం అందుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి వచ్చే పిటిషన్లను సంబంధిత పోలీస్ అధికారులకు యాప్ ద్వారా పంపి ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షించవచ్చని తెలిపారు. మొత్తం జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క వివరాలు, మొబైల్ నెంబర్స్ యాప్ నందు పొందుపరచబడినవి అని, తద్వారా పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క రియల్ టైమ్ లొకేషన్ ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాలను గుర్తించడానికి, యాప్ నుండి నేరుగా కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయడానికి, సమస్యాత్మక ప్రాంతాలకు తక్షణమే పోలీస్ బలగాలు చేరుకోవడానికి, శక్తివంతమైన, బలమైన మరియు నిజ-సమయ అప్లికేషన్ గా ఈ యాప్ పనిచేస్తున్నదని సి.ఇ.ఓ. ముకేష్ కుమార్ మీనాకు ఆయన వివరించారు. అదనపు సీఈఓ లు పి.కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, బాపట్ల జిల్లా ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బుగ్గన నామినేషన్ పెండింగ్‌లో ఉంచిన ఎన్నికల అధికారి



నంద్యాల: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మరోసారి డోన్ నుంచి ప్రాతినిథ్యం వహించేందుకు వైకాపా అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.శుక్రవారం నామినేషన్ల పరిశీలన సందర్భంగా.. ఆయన ఎన్నికల అఫిడవిట్‌పై తెదేపా అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఆస్తుల వివరాలు పూర్తిగా వెల్లడించలేదని, నామినేషన్ పత్రంలో కొన్ని కాలమ్స్ భర్తీ చేయలేదని ఫిర్యాదు చేశారు.దీనికి సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వెంటనే నామినేషన్ తిరస్కరించాలని కోరారు. మంత్రి బుగ్గనకు ఉన్న మొత్తం ఆస్తులు, అఫిడవిట్‌లో వెల్లడించిన ఆస్తుల వివరాలకు సంబంధించిన పత్రాలను ఆర్వోకు చూపించారు. తెదేపా పిర్యాదుపై స్పందించిన (రిటర్నింగ్ అధికారి) ఆర్వో.. ప్రస్తుతం ఆయన నామినేషన్‌ను పెండింగ్‌లో ఉంచారు. సాయంత్రంలోగా ఆస్తుల వివరాలు ఇవ్వాలని బుగ్గన తరఫు న్యాయవాదికి నోటీసు ఇచ్చారు. బుగ్గన నామినేషన్ తిరస్కరించకుండా పెండింగ్‌లో పెట్టడాన్ని తప్పుబడుతూ కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి ఆర్వోపై ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై త్వరగా స్పష్టత ఇవ్వాలని కోరారు.

# ఎడిటోరియల్

## ఛాంపియన్ దేశం

భారత చదరంగ క్రీడావనికి ఇది మరో శుభవార్త. మన దేశం నుంచి మరో చిచ్చరపిడుగు వచ్చాడు. తెలుగు కుటుంబానికి చెందిన దొమ్మరాజు గుకేశ్ పట్టుమని 17 ఏళ్ళ వయసులో ప్రపంచస్థాయిలో సత్తా చాటాడు. అరంగేట్రంలోనే ప్రపంచ చదరంగ క్రీడా పర్యవేక్షక సంస్థ (ఫిడే) వారి 'క్యాండిడేట్స్ 2024'లో గెలిచాడు. అదీ... చదరంగపుటెత్తుల్లో చలాకీతనం చూపుతూ, చులాగ్గా గెలిచాడు. కొద్ది నెలల్లో జరిగే ప్రపంచ ఛాంపియన్ పోటీలకు ఎన్నికయ్యాడు. 138 సంవత్సరాల ప్రపంచ ఛాంపి యన్‌షిప్ చరిత్రలోనే చిన్న వయసువాడిగా వరల్డ్ టైటిల్ కోసం పోటీపడనున్నాడు. ఒకవేళ ఆ విశ్వవేదిక పైనా గెలిస్తే, అతి పిన్నవయస్కుడైన వరల్డ్ ఛాంపియన్‌గా కొత్త చరిత్ర సృష్టించనున్నాడు. ఒక్క గుకేశ్ విజయమే కాక భవిష్యత్ ఆశాకిరణాలూ అనేకం ఉండడం గమనార్హం. ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్ళు పాల్గొనే 'క్యాండిడేట్స్'లో ఉన్నదే 16 మంది. అందులో ముగ్గురు మగ వాళ్ళు (గుకేశ్, విదిత్, ఆర్. ప్రజ్ఞానంద), ఇద్దరు ఆడవారు (కోనేరు హంపీ, ఆర్. వైశాలి)తో మొత్తం అయిదుగురి అతి పెద్ద బృందం భారత్‌దే. ఇంతమంది ఆటగాళ్ళు ఈ క్లిష్టమైన అలాగే, 2024 ఏప్రిల్ నాటి 'ఫిడే' ర్యాంకింగ్స్‌లో టాప్ 25లో అయిదుగురు భారతీయ పురుషులే. ఇక, మహిళల ర్యాంకింగ్స్‌లో టాప్ 15లో ముగ్గురు మనవాళ్ళే. జూనియర్ ర్యాంకింగ్స్‌కు వస్తే టాప్ 20లో ఏడుగురు భార తీయులే. అదే టాప్ 30 జూనియర్స్‌ని గనక లెక్క తీస్తే మూడింట ఒక వంతు మన దేశీయులే. ప్రపంచ చదరంగ వేదికపై అంతకంతకూ విస్తరిస్తున్న భారతదేశ స్థాయికీ, స్థానానికీ ఇదే సాక్ష్యం. 'చదరంగంలో భారత్ విశేష కృషి చేస్తోంది. అనతికాలంలో ప్రపంచంలో అగ్రశ్రేణి చదరంగ దేశమవుతుంది' అని ప్రపంచ మాజీ ఛాంపియన్ మ్యాగ్నస్ కార్ల్‌సెన్ గత ఏడాది వ్యాఖ్యానించారు. ఇప్పుడదే నిజమవుతోంది. నిజానికి, మన దేశంలో చదరంగ క్రీడ ఇంత శరవేగంతో విస్తరించడానికీ, విస్ఫోటనం చెందడానికీ అనేక కారణాలున్నాయి. ఇంటర్నెట్ డేటా ప్యాక్‌లు చౌక కావడం, మొబైల్ ఫోన్లలో సైతం సులభంగా అందుబాటులో ఉన్న చెస్ యాప్‌లు వగైరా వల్ల జనసామాన్యంలో ఈ క్రీడ వేగంగా, బలమైన పునాది వేసుకుంటోందని నిపుణుల విశ్లేషణ. ఇంటర్నెట్ వ్యాప్తి వల్ల ఇప్పుడు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని పిల్లలు సైతం మెట్రో నగరాల్లోని అత్యుత్తమ కోచ్‌ల నుంచి ఆన్ లైన్ చెస్ పాఠాలు నేర్చే వీలొచ్చింది. కరోనా అనంతరం ఆన్‌లైన్ టోర్నమెంట్‌లు పెరగడం కూడా భారతీయ యువకిశోరాలకు కలిసొచ్చింది. సూపర్ గ్రాండ్ మాస్టర్ల తోనూ, చివరకు ప్రపంచ మాజీ ఛాంపియన్లతోనూ తలపడి అనుభవం, ఆశ్చర్యకరమైన ఫలితాలు సాధించే అవకాశం దక్కింది. అగ్రశ్రేణి క్రీడాకారులు ఆట మానేశాక, కోచ్‌లుగా మారడమూ కొత్త తరానికి వరమైంది. గ్రాండ్ మాస్టర్లు ఆర్బీ రమేశ్ (ప్రజ్ఞానంద, వైశాలికి కోచ్), విష్ణుప్రసన్న (గుకేశ్‌కు కోచ్), శ్రీనాథ్ నారాయణన్ (అర్జున్, నిహాల్ సరీన్‌ల ట్రైనర్), సూర్యశేఖర్ గంగూలీ (విదిత్‌కు కోచ్) లాంటి వారు, వారి శిక్షణలో ఆరితేరిన ఆటగాళ్ళే అందుకు నిదర్శనం. గ్రాండ్ మాస్టర్లు కాకపోయినప్పటికీ, మంచి చదరంగం ఆటగాళ్ళు దాదాపు 50 వేల మందికి పైగా భారత్‌లో ఉన్నారని సాక్షాత్తూ ప్రపంచ చదరంగ క్రీడా పర్యవేక్షక సంస్థ (ఫిడే) డైరెక్టర్ జనరల్ ఎమిల్ సుతోవ్‌స్కీ అనడం విశేషం. ఇవన్నీ కలసి దేశంలో చదరంగ క్రీడకు సంబంధించిన సువ్యవస్థిత వాతావరణ కల్పనకు దోహదం చేశాయి. 'ఫిడే' సహకారంతో టెక్ మహీంద్రా ధనసాయంతో నడుస్తున్న గ్లోబల్ చెస్ లీగ్ లాంటి టోర్నమెంట్లు సైతం ఆటకూ, ఆటగాళ్ళకూ కొత్త ఉత్సాహం, ఉత్తేజం తెచ్చాయి. వీటన్నిటి ఫలితంగా ఇవాళ 64 చదరపు గడుల ఆటలో భారత్ అపూర్వంగా ముందుకు దూసుకుపోతోంది. 'ఈ ప్రపంచంలో ఈ క్షణంలో అత్యంత అస్థిరమైనది ఏమిటంటే, చదరంగంలో భారత నంబర్ 1 స్థానం' అని అజర్‌బైజాన్‌కు చెందిన ఓ గ్రాండ్ మాస్టర్ ఈ ఏడాది జనవరిలో ట్వీట్ చేశారు. ఛలోక్తిగా చెప్పినా, చెస్‌లో నిత్యం కొత్త ప్రతిభావంతులు రంగంలోకి దూసుకువస్తున్న మన దేశంలో ఇప్పుడది అక్షరసత్యం. ఈ ఏడాదిలో ఈ నాలుగు నెలల్లోనే ఆ నంబర్1 కిరీటం మన ఆటగాళ్ళు అయిదుగురి (విశ్వనాథన్ ఆనంద్, గుకేశ్, ప్రజ్ఞానంద, అర్జున్, విదిత్) మధ్య ఎప్పటికప్పుడు మారుతూ వచ్చిందంటే మనవాళ్ళలో పెల్లుబుకుతున్న ప్రతిభను అర్థం చేసుకోవచ్చు. యువజన - క్రీడాశాఖ సమకూరుస్తున్న నిధులు, ఆటగాళ్ళ శిక్షణకు అఖిల భారత చదరంగ సమాఖ్య అందిస్తున్న సహకారం, ప్రైవేట్ సంస్థల సహాయం ప్రతిభను పెంచి పోషించడంలో ప్రధానపాత్ర వహించాయి. ఇవాళ దేశంలో 84 మంది గ్రాండ్ మాస్టర్లు, 124 మంది ఇంటర్నేషనల్ మాస్టర్లు, 23 మంది మహిళా గ్రాండ్ మాస్టర్లు, 42 మంది మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్లు ఉన్నారంటే కారణం అదే! దేశవ్యాప్తంగా 30 వేల మందికి పైగా రేటింగ్ పొందిన రెగ్యులర్ టోర్నమెంట్ చెస్ ఆటగాళు

# వైభవంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారికి కుంకుమ పూజ



రాయల్ జర్నలిజం(కాకుమాను) ఏప్రిల్ 26 : కొండపాటూరు గ్రామంలో శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం ఈ నెల 30వ తేదీన జరుగు నేపథ్యంలో, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమంలో ముత్తయిదు మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ నరేష్ బాబు దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి కుంకుమ పూజార్పణ చేశారు. వీరికి దేవాదాయ శాఖ దేవాలయ శాఖ వీరికి ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ కమిటీ చైర్మన్ దంపతులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ సహా నేడు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్న కీలక నేతలు వీరే..

న్యూఢిల్లీ : రెండో విడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కోసం సర్వం సిద్ధమైంది. ఈ ఉదయం 7 గంటలకు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఆరంభమౌతుంది. సాయంత్రం వరకు కొనసాగుతుంది. మొత్తం 89 నియోజకవర్గాల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే తొలి విడత పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే. ఈ నెల 19వ తేదీన 21 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. దక్షిణాదిన తమిళనాడులో మొత్తం 39 లోక్‌సభ నియోజకవర్గాలకూ ఒకే విడతలో పోలింగ్ ముగిసింది. లోక్‌సభతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ సైతం పూర్తయింది. మలి విడతలో అస్సాం, బిహార్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, రాజస్థాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్‌లల్లో శుక్రవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ఆరంభమౌతుంది. సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. గడువు దాటినప్పటికి క్యూలైన్‌లో ఉన్నవారిని ఓటు వేయడానికి అనుమతి ఇస్తారు ఎన్నికల సిబ్బంది. ఒండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం..! ఈ ఎన్నికల్లో పలువురు కీలక నాయకులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ జాబితాలో రాహుల్ గాంధీ సైతం ఉన్నారు. ఆయన పోటీ చేస్తోన్న కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గానికి నేడే పోలింగ్ జరుగనుంది. కాంగ్రెస్, బీజేపీ నాయకులు శశిథరూర్, రాజీవ్ చంద్రశేఖర్ రెండో విడత పోటీలో ఉన్నారు. వారిద్దరూ తిరువనంతపురం నుంచి బరిలో నిలిచారు. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్- రాజ్‌నంద్‌గావ్, డీకే సురేష్- , బెంగళూరు రూరల్, కేంద్రమంత్రి శోభా కరంద్లాజే- బెంగళూరు నార్త్, తేజస్వి సూర్య- బెంగళూరు సౌత్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి- మండ్య, మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ వడెయార్- మైసూరు ఈ జాబితాలో ఉన్నారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై- హావేరి, శాండల్‌వుడ్ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ భార్య గీతా శివరాజ్ కుమార్- శివమొగ్గ, బీఎస్ యడ్యూరప్ప కుమారుడు రాఘవేంద్ర- శివమొగ్గ, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్- జోధ్‌పూర్, అశోక్ గెహ్లాట్ తనయుడు వైభవ్ గెహ్లాట్- జాలోర్, నటి హేమ మాలిని- మథుర, టీవీ రాముడు అరుణ్ గోవిల్- మీరట్ నుంచి పోటీలో ఉన్నారు.

# మేనిఫెస్టోలో మార్పులు, రైతుల కోసం - జగన్ కీలక హామీలు..!!



అమరావతి : ఏపీలో ఎన్నికల పోరు ప్రతిష్మాత్మకంగా మారుతోంది. నామినేషన్ల ఘట్టం పూర్తి కావటంతో..మేనిఫెస్టోల పైన పార్టీలు ఫోకస్ చేసాయి. జగన్ ఈ నెల 28వతేదీ నుంచి ఎన్నికల మలి విడత ప్రచారం ప్రారంభించేలా షెడ్యూల్ ఫిక్స్ అయింది. రేపు (శనివారం) తన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. మారుతున్న లెక్కలతో జగన్ మేనిఫెస్టోలో చివరి నిమిషంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన ఓట్ బ్యాంక్ పైన జగన్ గురి పెట్టారు. ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 27న ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించనున్నారు. ఇప్పటికే మేనిఫెస్టో పైన పార్టీ ముఖ్యులతో చర్చలు చేసారు. జగన్ బస్సు యాత్రలో వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా మేనిఫెస్టో ఖరారు చేసారు. అయితే, ఈ రోజునే తొలుత మేనిఫెస్టో విడుదల చేయాలని భావించారు. కానీ, రాజకీయంగా మారుతున్న లెక్కలు, ఓట్ బ్యాంక్ ను పరిగణలోకి తీసుకొని చివరి నిమిషంలో మార్పులు చేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా జగన్ తన మేనిఫెస్టోల కీలక హామీలకు సిద్దం అవుతున్నారు. నవరత్నాలను కొనసాగిస్తూనే కొన్నింటి పరిధి పెంచేలా నిర్ణయాలు ఉంటాయని తెలుస్తోంది. ఈ మేనిఫెస్టో నవరత్నాలకు మించి ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు.

ఎన్నికల హామీలు

2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టో హామీలను 99 శాతం అమలు చేసామని పార్టీ నేతలు చెబుతున్నారు. జగన్ బస్సు యాత్ర సమయంలో ప్రధానంగా రైతు రుణ మాఫీ గురించి ఎక్కువ మంది నుంచి వినతులు అందాయి. అయితే, జగన్ రుణమాఫీ పైన తన నిర్ణయం ఏంటనేది బయట పెట్టలేదు. చెప్పేదే చేస్తామని స్పష్టం చేసారు. అమ్మఒడి, పెన్షన్లు, రైతు భరోసా విషయంలో కీలక నిర్ణయాలు ఉంటాయని పార్టీ వర్గాల సమాచారం. అదే సమయంలో మహిళా ఓట్ బ్యాంక్ ను జగన్ ప్రధానంగా నమ్ముకున్నారు. దీంతో..రైతు రుణ మాఫీ అమలు చేస్తే ఎంత మొత్తం వరకు ప్రకటిస్తారు..రుణమాఫీ పైన స్పష్టత ఇస్తారా.. ఇతరత్రా రైతులకు ప్రయోజనం కలిగే హామీలను ప్రకటిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

గేమ్ ఛేంజర్ కానుందా

అదే విధంగా మహిళా ఓటర్లను తమ వైపు తిప్పుకొనేందుకు చంద్రబాబు సూపర్ సిక్స్ ప్రకటించారు. వీటికి ధీటుగా జగన్ హామీలు ఉంటాయా లేదా అనేది ఇప్పుడు రాజకీయంగా చర్చ. ఇక..జగన్ ఈ నెల 28వ తేదీ నుంచి ప్రచార యాత్ర ప్రారంభించనున్నారు. 28న తాడిపత్రి, వెంకటగిరి, కందుకూరు, 29న.. చోడవరం, పి.గన్నవరం, పొన్నూరు, 30న కొండెపి, మైదుకూరు, పీలేరు, మే1న బొబ్బిలి, పాయకరావుపేట, ఏలూరు జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. మేనిఫెస్టో ప్రకటన తరువాత ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా తన హామీలను జగన్ ప్రస్తావించనున్నారు. దీంతో..జగన్ ప్రకటించే మేనిఫెస్టో...వరాలు...ఇప్పుడు ఎన్నికల వేళ గేమ్ ఛేంజర్ గా మారే అవకాశం కనిపిస్తోంది.

# సిట్టింగ్ ఎంపీ మార్ఫింగ్ వీడియోలు వైరల్, సీన్ లోకి ప్రధాని మోదీ, మాజీ సీఎం, కాంగ్రెస్ టార్గెట్ !



న్యూఢిల్లీ : కర్ణాటకలోని హాసన్ లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న జేడీఎస్ సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ మార్ఫింగ్ చేసిన అశ్లీల వీడియోలను ప్రసారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆయన ఎన్నికల ఏజెంట్ ఎన్నికల అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ పెన్ డ్రైవ్ ఉదంతం బయటకు రావడంతో హాసన్ జిల్లా రాజకీయల్లో జోరుగా చర్చ జరుగుతోంది. జేడీఎస్, బీజేపీ కూటమి ఎన్నికల ఏజెంట్ పూర్ణచంద్ర తేజస్వి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. నవీన్ గౌడ తదితరులు ఈ మార్ఫింగ్ వీడియోలను వైరల్ చేస్తున్నారని తేజస్వి తన ఫిర్యాదులో ఆరోపించారు. హాసన్ జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పేరు చెడగొట్టాలనే ఉద్దేశంతో నవీన్ గౌడ తదితరులు వీడియోలు, ఫోటోలను మార్ఫింగ్ చేసి హాసన్ లోక్‌సభ నియోజకవర్గ ఓటర్లకు పెన్ డ్రైవ్, సీడీ, వాట్సాప్ ద్వారా పంపిస్తున్నారని తేజస్వి ఆరోపించారు. ప్రజ్వల్ రేవణ్ణకు ఓటు వేయకండి అంటూ ఓటర్లకు నవీన్ గౌడ తదితరులు చెబుతున్నారని, మా కూటమి నాయకుడు ప్రజ్వల్ రేవణ్ణ పేరు చెడకొట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. హాసన్ జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వీడియోల విషయంపై కర్ణాటక మాజీ సీఎం హెచ్ డీ కుమారస్వామికి కాంగ్రెస్ ప్రశ్నల వర్షం కురిపించింది. ప్రజ్వల్ రేవణ్ణ పెన్ డ్రైవ్ వ్యవహారం ఇప్పుడు హాసన్ జిల్లా దాటి రాష్ట్ర స్థాయిలో కలకలం రేపడంతో జోరుగా చర్చ జరుగుతోందని, దీనికి మీరు ఏం సమాధానం చెబుతారు అంటూ మాజీ సీఎం కుమారస్వామిని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రజ్వల్ రేవణ్ణ పెన్ డ్రైవ్ వ్యవహారంలో మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు అంటూ మాజీ సీఎం కుమారస్వామిని కాంగ్రెస్ ప్రశ్నించింది. పెన్ డ్రైవ్ నా జోబులో ఉందంటూ ఇంతకాలం చెబుతున్న కుమార స్వామి ఆ పెన్ డ్రైవ్ ఇదేనా ?, ఆ పెన్ డ్రైవ్ మీదేనా ?, హాసన్ జిల్లాలోని వీదివీదిలో చక్కర్లు కొడుతున్న ఆ పెన్ డ్రైవ్ ఇదేనా ? అంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ సీఎం కుమారస్వామిని ప్రశ్నించింది. కర్ణాటక మహిళలను నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న మాజీ సీఎం కుమారస్వామి మీ జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పెన్ డ్రైవ్ వ్యవహార ంలో ఎందుకు మౌనంగా ఉన్నారు అంటూ కాంగ్రెస్ ప్రశ్నించింది. మాజీ సీఎం కుమారస్వామితో పాటు ప్రధాని నరేంద్ర మోదీ మీద కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. మహిళ మంగళసూత్రాల వ్యవహారంలో నోరుపారేసుకున్న ప్రధాని రేంద్ర మోదీని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించింది, మహిళల మానం, మర్యాదలు తీస్తున్న హాసన్ జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు బీజేపీ ఎలా మద్దతు ఇస్తుందో చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మహిళలు, వారి మంగళసూత్రాల మీద మీకు గౌరవం ఉంటే హాసన్ జేడీఎస్, బీజేపీ కూటమి అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణ వ్యవహారంలో జరిగిన ఈ వ్యవహారంపై వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

# ఎన్నడు చూడని అభివృద్ధి కోనా తోనే సాధ్యం



రాయల్ జర్నలిజం ( కర్లపాలెం ) ఏప్రిల్ 26 : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో పేదవాడి గడప వద్దకే పరిపాలన వచ్చిందని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన కర్లపాలెం మండలం కొత్త నందాయపాలెం గ్రామంలో బాపట్ల వైసిపి అభ్యర్థి మాజీ డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పేదవాడి గడప వద్దకే వాలంటరీ వ్యవస్థ ద్వారా పరిపాలనను తీసుకొచ్చి వారి అర్హతను బట్టి అన్ని సంక్షేమ పథకాలను వారికి అందజేశారు అన్నారు. సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు ఎంతో సంతోషంతో ఉన్నారన్నారు. ఇలాంటి పరిపాలన మరల కొనసాగాలి అంటే కచ్చితంగా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి బాపట్ల శాసనసభ్యులుగా కోన రఘుపతి ఎంపీగా నందిగం సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పేదవారికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వలన ముఖ్యమంత్రి పరిపాలన పట్ల ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. బాపట్ల నియోజకవర్గంలో కూడా గతంలో చూడనటువంటి అభివృద్ధి కోన రఘుపతి ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రజలు చూశారని ఆ అభివృద్ధి కొనసాగి పల్లెలు కూడా అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా కోన రఘుపతి గెలవాలన్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ అయ్యప్ప రెడ్డి నాయకులు అంజిరెడ్డి మండల కన్వీనర్ ఏడుకొండలు కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ్య చీరాల సత్యనారాయణ రెడ్డి బెనర్జీ మనోహర్ తిరుపాల్ రెడ్డి,కాగిత మహేష్ స్వామి రెడ్డి రమేష్ బాబురావు ధర్మేంద్ర ఆట్ల శ్రీనివాస్ రెడ్డి కంకిపాటి నాగరాజు, పేరాల సురేష్, హరిబాబు రెడ్డి,రాజేష్, నాగరాజు రెడ్డి,ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల స్థానానికి 34 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 26 : రాష్ట్రంలో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ ఇటీవల ముగిసిన సంగతి విదితమే. అయితే జిల్లా రిటర్నింగ్ అధికారి రంజిత్ బాషా శుక్రవారం స్క్రూటినీ ప్రక్రియ నిర్వహించారు. దీనిలో భాగంగా బాపట్ల పార్లమెంట్ పరిధిలో 34 నామినేషన్లు నమోదు కాగా వారిలో ముగ్గురు డమ్మి అభ్యర్థులు ఉన్నారు. వీరిలో మొత్తం 27 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించగా 7 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించడం జరిగింది. తిరస్కరించబడిన అభ్యర్థుల్లో ఇద్దరు స్వాతంత్ర్య అభ్యర్థులు ఉన్నారు. బాపట్ల నియోజకవర్గం లో నామినేషన్ దాఖలు చేసిన వారిలో 5 మంది అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడం జరిగింది.

# ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా రక్త దాన శిబిరం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 26 : రక్త దానం చేయడం ద్వారా ఒకరి ప్రాణం కాపాడిన వారు అవుతారని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రేపల్లె రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కళాశాల యాజమాన్యం వారి సహకారంతో శుక్రవారం మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేవి శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తారని సేవాభావం కలిగి ఉండటం చాలా మంచి విషయం, బ్లడ్ డోనర్స్ ఆర్ లైఫ్ సేవర్స్ అని తెలియజేశారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి విద్యార్థి దశ నుండి మానవతా విలువలు కలిగి ఎదుటివారికి సహాయం చేయగలిగే వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలని తెలిపారు. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకులు మొత్తం 60 మంది రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి వారి యొక్క సేవ భావాన్ని తెలిపారు. వీరితో పాటు ఎన్.సి.సి క్యాడెట్స్ కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్స్ : దోప్పలపూడి రామ్మోహన్ రావు, గెల్లి దిలీప్ కుమార్, కరస్పాండెంట్ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్ తాళ్లూరి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐ. హరిత, ఎన్సిసి అధికారిని ఓ. శ్రీదేవి, బిఎస్. నారాయణ బట్టు( డిస్ట్రిక్ట్ చైర్మన్ ) టి. ప్రసాద్ రెడ్డి( రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె )డాక్టర్ వి. వీర రాఘవయ్య( డిస్టిక్ ట్రెజరర్ ) బ్లడ్ బ్యాంక్ సభ్యులు, ఎన్సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

# అలా చేస్తే నామినేషన్ ఉపసంహరించుకుంటా..

## సోమిరెడ్డికి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు పూర్తి కావడంతో ఇక అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు ఎన్నికల ప్రచారంలో దూకుడును కొనసాగించనున్నారు. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు మాటల తూటాలను పేలుస్తూ రాజకీయాలను రసవత్తరంగా మారుస్తున్నారు. తాజాగా నెల్లూరు జిల్లాలో హెూరాహెూరీగా టిడిపి వర్సెస్ వైసీపీ కొనసాగుతుంది. ముఖ్యంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి వర్సెస్ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మధ్య వార్ కొనసాగుతుంది.

సోమిరెడ్డిపై విరుచుకుపడిన కాకాణి గోవర్ధన్ రెడ్డి

నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల్లో పంచేందుకు భారీగా మద్యం కాకాణి గోవర్ధన్ రెడ్డి డంప్ చేయించారని తెలుగుదేశం పార్టీ ఆరోపిస్తుంది. ఈ క్రమంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి సోమిరెడ్డి పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నీతిమాలిన మాటలు మాట్లాడుతున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ మద్యం దొరికినా వైసిపి దేనని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తనపై బురద చల్లుతున్నాడని ధ్వజమెత్తారు.

సోమిరెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు అందుకే

ఓడిపోతానన్న భయంతోనే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ తరహా దుష్ప్రచారానికి దిగారని, నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఓటమిని ముందుగానే అంగీకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు దిక్కుతోచని స్థితిలో ఈ విధమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు.

సంస్కారం నేర్చుకో సోమిరెడ్డి

గత ఎన్నికలలో ఎలక్షన్ కమిషనర్ చేసిన ఎఫ్ఐఆర్లో నా పేరు ఉందని చెబుతున్నారని, సోమిరెడ్డి నిరూపిస్తావా.. అంటూ ప్రశ్నించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి. మద్యం దొరికిన రైస్ మిల్ ఓనర్ కి తనకు సంబంధం ఉందని నిరూపిస్తావా అంటూ ప్రశ్నించారు. బురద జల్లే పనులు మానుకోవాలని హితవు పలికారు. సోమిరెడ్డి సంస్కారంగా బతకడం నేర్చుకోవాలని సూచించారు. ఎక్కడో మద్యం దొరికితే దాన్ని తనకు ఆపాదిస్తున్నారు అని అసహనం వ్యక్తం చేశారు.

అలా చెయ్ .. నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా: కాకాణి

పొదలకూరులో జరిగిన చంద్రబాబు సభకు 5000 మంది వచ్చారని నిరూపిస్తే కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. నిరూపిస్తే నా నామినేషన్ విత్ డ్రా చేసుకుంటానన్నారు. సోమిరెడ్డి బ్రతుకంతా అవినీతి మయమని, ఓటర్లకు డబ్బులు పంచుతున్న సోమిరెడ్డి ని డిస్ క్వాలిఫై చేయాలని తాను సీఈసీ కి కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఇక ఎన్నికల్లో తాను ఏమి మాట్లాడాలో కూడా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిసైడ్ చేస్తున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# కేంద్రంలో మాపై ఆధారపడే పార్టీ రావాలి: మంత్రి బొత్స

అమరావతి : త్వరలో ఏపీలో అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరుకుంది. ఇప్పటికే నామినేషన్ల దాఖలు ప్రక్రియ కూడా ముగియడంతో అన్ని పార్టీలు ప్రచారంపై దృష్టి సారించాయి. మండుటెండలను సైతం లెక్క చేయకుండా జనంలోకి చొచ్చుకెళ్తోన్నాయి.ఎన్నికల ప్రచారంలో భాగంగా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ– ఓ న్యూస్ ఛానల్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. పలు ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చారు. కేంద్రంలో బీజేపీ/ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి ఎలాంటి మేలు జరగలేదనీ పేర్కొన్నారు. పలు అంశాలను ఆయన ఉదహరించారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ చేసిన వ్యాఖ్యలను బొత్స తప్పు పట్టారు.కేంద్రంలో మంత్రి పదవుల్లో ఉన్నవాళ్లు చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సి ఉంటుందని, ఏది పడితే అది మాట్లాడటం, నోటికి వచ్చినట్లు విమర్శలు చేయడం సరికాదని అన్నారు. కేంద్రమంత్రి హెూదాలో మాట్లాడే ప్రతీ మాటకు నిబద్ధత ఉంటుందని, దాన్ని నిలబెట్టుకోవాలని హితవు పలికారరు.ఏపీలో విద్యా మంత్రిత్వ శాఖపై కొన్ని పత్రికలు దురుద్దేశంతో తప్పుడు కథనాలు రాసి ప్రజలను నమ్మించాలని చూస్తున్నాయని, కేంద్ర మంత్రి కూడా వాటినే వల్లె వేశారని బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క అధ్యాపకుడు కూడా విద్యాశాఖలో అవినీతి జరిగిందని ఫిర్యాదు చేశారా?.. అని ప్రశ్నించారు.ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో రికార్డు స్థాయిలో ఫలితాలు వచ్చాయని, ఎక్కడా చిన్నపాటి పొరపాటు కూడా లేకుండా పరీక్షలు నిర్వహించామని బొత్స గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరిస్తోన్నారని కితాబిచ్చారు. ఉపాధ్యాయులు కష్టపడటం వల్లే 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చాయని ప్రశంసించారు. 2014లో ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా, కేంద్రంలో పియూష్ గోయెల్ రైల్వే మంత్రిగా పని చేశారని అప్పట్లో ఎందుకు



రైల్వే జోన్ ఇవ్వలేదని ప్రశ్నించారు బొత్స. రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని తమ ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో కేంద్రంలో ఉంది సింగిల్ ఇంజిన్ ప్రభుత్వమా, డబుల్ ఇంజిన్ ప్రభుత్వమా? అని నిలదీశారు.ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో దేశంలోనే అతి పెద్ద అవినీతి జరిగింది బీజేపీ హయాంలోనేనని బొత్స అన్నారు. స్సీ, ఎస్టీ రిజర్వేషన్లు, జనాభా ప్రాతిపదికగా జరిగే కేటాయింపు, దళితుల రిజర్వేషన్లు తగ్గించాలని చూస్తే బీజేపీ మట్టి కొట్టుకుపోతుందని బొత్స తేల్చి చెప్పారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని మంత్రి బొత్స అన్నారు. రాష్ట్రానికి మంచి జరుగుతుందని అంటే ఎలాంటి అంశానికైనా తాము మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు.అందుకే– కేంద్రంలో తమ వైఎస్ఆర్సీపీ పై ఆధారపడే పార్టీ రావాలని కోరుకుంటున్నామని బొత్స అన్నారు. అలా వస్తే రాష్ట్రానికి రావాల్సిన ఇంకా కొన్ని ప్రయోజనాల కోసం కేంద్రాన్ని అడిగి తీసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం మనం అడిగితే పనులు అయ్యే పరిస్థితి కేంద్రంలో లేదని చెప్పారు. కేంద్రం అన్నీ రాజకీయ కోణంలో ఆలోచిస్తుందని, అందుకే వైసీపీపై ఆధారపడే ప్రభుత్వం రావాలని పేర్కొన్నారు.

# విశాఖ ఉక్కు భూముల విషయంలో యథాతథ స్థితి పాటించండి: కేంద్రానికి హైకోర్టు ఆదేశం

అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు, ఆస్తుల విషయంలో యథాతథ స్థితి (స్టేటస్ కో) పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్లాంట్కు చెందిన భూములు, యంత్రాలు, ఇతర ఆస్తులను విక్రయించడం లేదని అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్జీ) బి.నరసింహాశర్మ చెప్పిన వివరాలను నమోదు చేసింది. విచారణ సందర్భంగా ఏఎస్జీ వాదనలు వినిపిస్తూ.. కర్మాగారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి చెందిన పెట్టుబడులను మాత్రమే ఉపసంహరిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. అందుకు అంగీకరించిన ధర్మాసనం విచారణను జూన్ 19కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏవీ శేషసాయి, జస్టిస్ ఎన్.విజయ్తో కూడిన ధర్మాసనం గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కోసం కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్, విశ్రాంత ఐపీఎస్ అధికారి వి.వి.లక్ష్మీనారాయణ, సువర్ణరాజు, తదితరులు హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు. వాటిపై ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం.. భూములు, ఆస్తులను విక్రయిస్తున్నారా? భాగస్వాములతో సంప్రదించాకే ప్రైవేటీకరణపై నిర్ణయం తీసుకున్నారా? ప్రైవేటీకరించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రాసిన లేఖపై ఏం నిర్ణయం తీసుకున్నారు? తదితర వివరాలను చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. తాజాగా గురువారం జరిగిన విచారణలో ఏఎస్జీ వాదనలు వినిపిస్తూ.. వివరాలతో అదనపు అఫిడవిట్ దాఖలు చేశామన్నారు. సీఎం రాసిన లేఖకు కేంద్ర ఆర్థికమంత్రి సమాధానం ఇచ్చారని తెలిపారు. స్టీల్ ప్లాంట్కు సంబంధించిన ఒక్క ఎకరాను సైతం




తాకడం లేదని స్పష్టంచేశారు. పిటిషనర్ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తున్నాం తప్ప మూసివేయడం లేదని తెలిపారు. తన వాదనలను న్యాయస్థానం నమోదు చేసినా అభ్యంతరం లేదని అన్నారు. ధర్మాసనం స్పందిస్తూ.. కోర్టుకు వేసవి సెలవులు ముగిసే వరకు భూములు, ఆస్తుల విషయంలో స్టేటస్ కో పాటిస్తారా అని ప్రశ్నించగా ఏఎస్జీ అందుకు అంగీకారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. న్యాయస్థానం లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్లో సమాధానం లేదని వివరించారు. నిర్ణయానికి ముందు సంప్రదింపులు జరపలేదన్నారు. ప్రైవేటీకరించకుండా ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని కేంద్రానికి సీఎం లేఖ రాశారని తెలిపారు. కేఏ పాల్ నేరుగా వాదనలు వినిపిస్తూ.. స్టీల్ ప్లాంట్ నష్టాల్లో నడవడం లేదన్నారు. కర్మాగారానికి అవసరమైన నిధులను విదేశాల నుంచి తెచ్చేందుకు అనుమతించాలని కేంద్రానికి వినతి ఇచ్చినప్పటికి చర్యలు లేవన్నారు.

# బీజేపీకి షాకిచ్చిన వరుణ్ గాంధీ–సోదరి ప్రియాంకపై పోటీకి నో..!



న్యూఢిల్లీ : గత లోక్ సభ ఎన్నికల్లో యూపీలోని పిలిభిత్ సీటు నుంచి బీజేపీ ఎంపీగా గెలిచిన గాంధీ కుటుంబ వారసుడు వరుణ్ గాంధీకి ఈసారి మాత్రం ఆ పార్టీ టికెట్ నిరాకరించింది. కొంతకాలంగా బీజేపీ విధానాలపై బహిరంగానే విమర్శలు చేస్తున్న వరుణ్ కు ఈసారి టికెట్ ఇచ్చేందుకు కాషాయ పార్టీ ఆసక్తి చూపలేదు. అయితే వరుణ్ కూడా దీనిపై స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా వరుణ్ ను కాంగ్రెస్ కంచుకోట అయిన రాయ్ బరేలీ సీటు నుంచి బరిలోకి దించాలని బీజేపీ భావించింది. 2004 నుంచి రాయ్ బరేలీలో వరుసా గెలుస్తూ వస్తున్న కాంగ్రెస్ అగ్రనేత సోనియ గాంధీ ఈసారి మాత్రం రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. దీంతో రాయ్ బరేలీలో ఎవరు పోటీ చేస్తున్నారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ తరుణంలో సోనియా కుమార్తె, ప్రస్తుతం యూపీ కాంగ్రెస్ వ్యవహారాలు చూస్తున్న ప్రియాంక గాంధీ వాద్రాను రాయ్ బరేలీ నుంచి పోటీ చేయించాలని ఆ పార్టీ భావిస్తోంది. దీంతో ప్రియాంకపై పోటీగా వరుణ్ గాంధీని పోటీ చేయాలని బీజేపీ సూచించింది. అయితే సోదరి ప్రియాంకపై పోటీ చేసేందుకు వరుణ్ గాంధీ నో చెప్పేశారు. ఈ మేరకు బీజేపీ ఆఫర్ ను వరుణ్ గాంధీ తిరస్కరించారు. ఇందిరాగాంధీ చిన్న కుమారుడు సంజయ్ గాంధీ కుమారుడు అయిన వరుణ్ గాంధీ, ఆయన తల్లి మేనకా గాంధీ పేరుకే బీజేపీ ఎంపీలుగా ఉన్నారు. కానీ ఎప్పుడూ యాక్టివ్ రాజకీయాలు చేయలేదు. రాజీవ్ గాంధీ సతీమణి అయిన సోనియా గాంధీతో విభేదాల కారణంగా వారు గాంధీ కుటుంబానికీ, రాజీవ్ పిల్లలకూ దూరంగా ఉన్నారు. అయితే ఈ విభేదాలను సొమ్ము చేసుకోవాలని ప్రయత్నించిన బీజేపీకి వరుణ్ తాజా నిర్ణయం షాకిచ్చింది.

# మరో బాంబు పేల్చిన షర్మిల–ఆస్తుల కేసులో వైఎస్ ను చేర్చిన జగన్..!

హైదరాబాద్ : ఏపీలో తన అన్న వైఎస్ జగన్ తో రాజకీయంగా విభేధిస్తూ సంచలన ఆరోపణలు చేస్తున్న సోదరి వైఎస్ షర్మిల తాజాగా మరో బాంబు పేల్చారు. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ తనతో పాటు దివంగత మాజీ సీఎం, తండ్రి వైఎస్సార్ పేరును ఆస్తుల కేసులో చేర్చి వేధిస్తోందని జగన్ ఆరోపిస్తుండగా.. దానికి షర్మిల ఘాటు కౌంటర్ ఇచ్చారు. ఆస్తుల కేసులో వైఎస్ పేరును చేర్చింది కాంగ్రెస్ పార్టీ కాదని, స్వయంగా జగనే అని ఆమె సంచలన ఆరోపణ చేశారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాస్తుల కేసులో తనను అరెస్టు చేసి జైలుకు పంపిందని, అలాంటి పార్టీలో షర్మిల చేరిందంటూ జగన్ చేస్తున్న ఆరోపణలకు షర్మిల గుంటూరు జిల్లా ప్రచారంలో కౌంటర్ ఇచ్చారు. వైఎస్సార్ పేరును సీబీఐ ఛార్జిషీట్ లో చేర్చింది కాంగ్రెస్ పార్టీ కాదని, స్వయంగా తన అన్న వైఎస్ జగనే అని ఆమె వెల్లడించారు. తన లాయర్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి ద్వారా వైఎస్సార్ పేరును ఛార్జిషీట్ లో జగన్ చేర్పించారని ఆమె ఆరోపించారు. ఆస్తుల కేసుల నుంచి బయట పడేందుకు



జగన్ కావాలని పిటీషన్ వేయించారని షర్మిల ఆరోపించారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డితో హైకోర్టు లో పిటీషన్ వేయించిందే జగన్ రెడ్డి అన్నారు. అదే పొన్నవోలు కి ఇప్పుడు అడ్వకేట్ జనరల్ పదవి ఇచ్చారని గుర్తుచేశారు. ఇది నిజం కాదని దమ్ముంటే జగన్ సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్ పై ఛార్జిషీట్ లో కాంగ్రెస్ పాత్ర లేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పొరబాటున వైఎస్ పేరు చేర్చిందని చెప్పిన షర్మిల ఇప్పుడు మాట మార్చడం విశేషం.

# కీలక నియోజకవర్గాల్లో సీన్ ఛేంజ్ - వారి ఎంట్రీతో గుబులు..!!




అమరావతి : ఏపీలో ఎన్నిక లెక్కలు మారుతున్నాయి. పలు నియోజకవర్గాల్లో పోరు హెూరాహెూరీగా మారుతోంది. కూటమి వర్సస్ వైసీపీ మధ్య పోరు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. గెలుపు పైన రెండు వైపులా ధీమా కనిపిస్తోంది. నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. కీలక అంశాలు తెర మీదకు వస్తున్నాయి. కూటమి అభ్యర్దులు పోటీ చేస్తున్న పలు చోట్ల రెబల్స్ పోటీలో నిలిచారు. అదే సమయంలో కీలక నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్దుల పేర్లతో ఉన్న వారే స్వతంత్రులుగా బరిలోకి దిగారు.

పూర్తయిన నామినేషన్లు

ఎన్నికల్లో నామినేషన్ల ఘట్టం పూర్తయింది. పరిశీలన జరుగుతోంది. అయితే, పలు ఆసక్తి కర సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రధాన పార్టీల అభ్యర్దులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో వారి పేర్లతోనే కొందరు స్వతంత్ర అభ్యర్దులుగా నామినేషన్లు దాఖలు చేసారు. ఇది ప్రధాన పార్టీల అభ్యర్దులకు ఇబ్బందిగా మారుతోంది. జనసేన గుర్తు గాజు గ్లాసు పైన కొత్త సమస్య ఆ పార్టీ అభ్యర్దులను వెంటాడుతోంది. జనసేన బరిలో లేని చోట గాజు గ్లాసు గుర్తును స్వతంత్రులకు కేటాయిస్తున్నారు. ఎంపీ అభ్యర్దులుగా జనసేన అభ్యర్దులు పోటీ చేస్తున్న పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సమస్య పార్టీ అభ్యర్దుల గెలుపు ఓటముల పైన ప్రభావం చేసే ఛాన్స్ ఉంది.

అభ్యర్దుల్లో టెన్షన్

తాడేపల్లిగూడెంలో జనసేన అభ్యర్థిగా పోటీలో ఉన్న బొలిశెట్టి శ్రీనివాస్ పేరును పోలిన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేశారు. ఈ సారి గెలుపు పైన బొలిశెట్టి భారీగా ఆశలు పెట్టుకున్నారు. అదే విధంగా గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా వల్లభనేని వంశీ మోహన్ నామినేషన్ వేయగా, దాదాపు అదే పేరుతో ఉన్న మరో వ్యక్తి వల్లభనేని మోహన్ శ్రీకృష్ణ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఇక..తిరువూరు(ఎస్సీ)లో టీడీపీ అభ్యర్థిగా కొలికపూడి శ్రీనివాస్ నామినేషన్ వేశారు. దాదాపు ఇదే పేరుతో ఉన్న కొలికపోగు శ్రీను అనే వ్యక్తి జాతీయ జనసేన పార్టీ తరపున నామినేషన్ వేశారు.

ఫలితం మార్చేస్తారా

ఇక, అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్ నామినేషన్ వేశారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరఫున అదే పేరుతో ఉన్న బోయిన బుద్ధ ప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు.గుడివాడ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నామినేషన్ వేశారు. అదే పేరుతో ఉన్న కొడాలి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయటంతో వీరి ప్రభావం ఓటింగ్ సమయంలో ఎంతో కొంత ఉంటుందనే వాదన ఉంది. దీంతో..వారితో నామినేషన్ల ఉపసంహరణ దిశగా ప్రధాన పార్టీల అభ్యర్దులు ప్రయత్నాలు ముమ్మరం చేసారు.

# హరీష్ మామ చెప్పిన సీసపద్యమంతా లేఖలో రాసుకొచ్చాడు.. రేవంత్ రెడ్డి సెటైర్లు



హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హరీష్ రావుల మధ్య సవాళ్ళ పర్వం కొనసాగుతూనే ఉంది. ఈరోజు ఉదయం అమరవీరుల స్తూపం దగ్గరికి వచ్చిన హరీష్ రావు తాను రాజీనామా లేఖతో వచ్చానని, సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన సవాల్ ను స్వీకరించాలని, రావడానికి మొహమాటంగా ఉంటే తన పీఏ తో అయినా తన స్టాఫ్ తో అయినా రాజీనామా లేఖను పంపించాలని డిమాండ్ చేశారు.

హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం

ఇక దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి మోసం చేయాలనుకునే ప్రతిసారి హరీష్ రావుకు అమరవీరుల స్థూపం గుర్తొస్తుంది అని కౌంటర్ వేశారు. హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం అని, ఇన్నాళ్లు అమరవీరుల స్థూపం దగ్గరికి వెళ్లని హరీష్ రావు ఇప్పుడు రాజీనామా చేస్తానని లెటర్ రాసుకొని అమరవీరుల స్థూపం దగ్గరకు ఎందుకు వెళ్ళాడు అంటూ ప్రశ్నించారు.

రాజీనామా లేఖ స్పీకర్ ఫార్మాట్ లో ఉండాలి

స్పీకర్ ఫార్మాట్లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదని, హరీష్ రావు రాసింది రాజీనామా లేఖ కాదని , హరీష్ రావు తన మామ కేసీఆర్ చెప్పిన సీస పద్యాన్ని లేఖలో రాసుకు వచ్చారంటూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతితెలివి ప్రదర్శిస్తున్నాడని మండిపడిన రేవంత్ రెడ్డి ఆయన తెలివి మోకాళ్లలో నుంచి అరికాళ్ళలో కి జారినట్టు ఉంది అంటూ వ్యాఖ్యలు చేశారు.


ఇప్పటికే అదే చెప్తున్నా హరీష్

ఇక ఇదే సమయంలో "హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా ఆగస్టు 15లోగా రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతామని నీ రాజీనామా రెడీగా పెట్టుకో" అంటూ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఇక హరీష్ రావు తాజాగా అమరవీరుల స్తూపం వద్దకు వచ్చి రాజీనామా లేఖ తెచ్చానని చెప్పిన ఘటనపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం మండిపడ్డారు.

రాజీనామా లేఖ పేరుతో హరీష్ రావు జోకర్ అయ్యారు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

రాజీనామా లేఖ పేరుతో హరీష్ రావు డ్రామాలు చేస్తున్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాజీనామా పేరుతో హరీష్ రావు మళ్ళీ జోకర్ అయ్యాడని, హరీష్ రావు దొంగ రాజీనామా, మీరు చేసేవి దొంగ దీక్షలు అంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు అంటూ సవాల్ విసిరారు.

# మంత్రిగారి నగదు 'బదిలీ'లకు కోడ్ ఉన్నా ఆమోదం



అమరావతి గతంలో జరిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుల దొడ్డిదారి బదిలీలకు.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఆమోదిస్తూ(ర్యాటిఫై) పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, కమిషనర్ సురేష్ కుమార్‌లు విడివిడిగా మెమోలు జారీ చేశారు. వీటిని ఈ నెల 23న ఇవ్వగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. రూ.కోట్లలో డబ్బు చేతులు మారిన ఈ రాజకీయ సిఫార్సు బదిలీలకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాటిఫికేషన్ ఇవ్వడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారితే తీసుకున్న డబ్బులకు న్యాయం జరగదనే ఉద్దేశంతో పైరవీ బదిలీలకు ఆమోద ముద్ర వేసేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఉత్తరాంధ్రకు చెందిన కీలక మంత్రి, ఆయన పీఏ, పాఠశాల విద్యాశాఖలోని కొందరు అధికారులు కలిసి పైరవీల బదిలీలకు తెరతీశారు. వైకాపా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకుల వినతులతో 653 మంది టీచర్ల బదిలీల జాబితాలను జిల్లా విద్యాధికారులకు పంపించారు. ఉత్తరాంధ్ర మంత్రి పేషీలో డబ్బులు వసూలు చేసి, జాబితాలను జిల్లాలకు వాట్సప్‌లో పంపించారు. వాట్సప్ బదిలీలపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఉపాధ్యాయులు పెట్టుకున్న బదిలీ దరఖాస్తుతోపాటు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల లేఖలు జత చేసి, ఉత్తరాంధ్ర మంత్రి పేషీలో సమర్పించారు. వీటిని కమిషనరేట్‌కు పంపించగా అక్కడి నుంచి వాట్సప్‌ల్లో జిల్లా విద్యాధికారులకు పంపారు. డీఈఓలు నేరుగా పోస్టింగ్‌లు ఇచ్చేశారు. వీరికి ఇప్పుడు జీతాలు ఆగిపోయాయి. ప్రభుత్వం నుంచి అనుమతి లేనందున జీతాలకు సమస్య ఏర్పడింది. గత కొన్ని నెలల నుంచి వీరికి జీతాలు రాకపోవడంతో డీఈఓలు అభ్యర్థనలు పంపారు. వీటికి ప్రవీణ్ ప్రకాశ్ ఆమోదం తెలుపుతూ మెమో జారీ చేశారు. ఈ మేరకు కమిషనర్ మరో మెమో ఇచ్చారు. మంత్రి వసూళ్లకు ఆమోదం: ఉత్తరాంధ్రకు చెందిన కీలక మంత్రి ఉపాధ్యాయుల బదిలీల్లో భారీగా వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ ఒక్క బదిలీల్లోనే మంత్రి, ఆయన పేషీలోని పీఏ కలిపి రూ. 50 కోట్ల వరకు నొక్కేసినట్లు ప్రచారం సాగుతోంది. సాధారణ బదిలీలు పూర్తయిన తర్వాత సిఫార్సులు, లంచాలతో రాష్ట్ర వ్యాప్తంగా 653మందికి నేరుగా పోస్టింగ్‌లు ఇచ్చేశారంటే విద్యా వ్యవస్థలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ జాబితాలో లేని మరో 200వరకు ఉపాధ్యాయ బదిలీలు కూడా అక్రమంగా జరిగినట్లు ఆరోపణలున్నాయి.

# స్త్రీ ధనంపై భర్తకు నియంత్రణ ఉండదు: సుప్రీం



దిల్లీ: భార్యకు చెందిన స్త్రీ ధనం (మహిళా ఆస్తి)పై భర్తకు ఎటువంటి నియంత్రణ ఉండదని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఒకవేళ కష్టకాలంలో వాడుకున్నప్పటికీ ఆ సొమ్మును తిరిగి భార్యకు ఇచ్చేయాల్సిన నైతిక బాధ్యత భర్తపై ఉందని తేల్చి చెప్పింది. ఈ మేరకు ఓ మహిళ నష్టపోయిన బంగారానికి బదులుగా ఆమెకు రూ. 25 లక్షలు చెల్లించాలంటూ ఆమె భర్తను ఆదేశించింది. వివాహం సందర్భంగా తన పుట్టింటి వారు తనకు భారీగా బంగారు ఆభరణాలు ఇచ్చారని, పెళ్లి తరువాత తన తండ్రి తన భర్తకు రూ. 2 లక్షల చెక్ ఇచ్చారని ఈ కేసులో ఓ మహిళ పేర్కొన్నారు. తొలిరాత్రి రోజున ఆ ఆభరణాలన్నింటినీ తన భర్త స్వాధీనం చేటసుకున్నాడని చెప్పారు. భద్రపరుస్తానంటూ వాటిని తన తల్లికి అప్పగించాడని, ఆపై వారిద్దరూ తమకు అంతకు ముందే గల అప్పులు తీర్చడానికి వాటిని దుర్వినియోగం చేశారని ఆమె ఆరోపించారు. దీనిపై తనకు జరిగిన నష్టాన్ని పూడ్చుకునే హక్కు ఆమెకు ఉందంటూ 2011లో ఓ కుటుంబ న్యాయస్థానం తీర్పిచ్చింది. దీనిని కేరళ హైకోర్టు కొట్టేయడంతో బాధితురాలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం..స్త్రీ ధనం భార్యాభర్తల ఉమ్మడి ఆస్తి కాదని స్పష్టం చేసింది. ఆ ఆస్తిపై భర్తకు ఎటువంటి హక్కు ఉండదని పేర్కొంది. ఆమె ఆభరణాల దుర్వినియోగానికి గాను ఆమెకు రూ. 25 లక్షలు చెల్లించాలని తీర్పిచ్చింది.

# లోక్‌సభ ఎన్నికల బరిలో ఖలిస్థానీ వేర్పాటువాది అమృత్‌పాల్ సింగ్..?




న్యూఢిల్లీ : ఏడాది క్రితం పంజాబ్‌లో వేర్పాటువాదాన్ని తెరపైకి తెచ్చి కలకలం రేపిన ఖలిస్థానీ నాయకుడు అమృత్‌పాల్ సింగ్ ఇప్పుడు ఎన్నికలపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఖదూర్ సాహెబ్ లోక్ సభ స్థానం నుంచి బరిలోకి దిగవచ్చని ప్రచారం జరుగుతోంది. అమృత్‌పాల్ ప్రస్తుతం డిబ్రూగఢ్ జైల్లో ఉన్నాడు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు అతడి లాయర్ రాజ్‌దేవ్ సింగ్ ఖల్సా బుధవారం ప్రకటించారు. జైల్లో అతడితో భేటీ అనంతరం ఈ విషయం చెప్పారు. మరోవైపు అమృత్‌పాల్ తండ్రి తార్సెమ్ సింగ్ మాత్రం ఈ అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తన కుమారుడిని గురువారం జైల్లో కలుసుకున్న తర్వాత మాట్లాడుతూ.. "ఎన్నికల్లో పోటీ అంశంపై అమృత్‌పాల్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. మేము ఆ విషయం మాట్లాడేందుకే వచ్చాం" అని పేర్కొన్నాడు. నిబంధనల కారణంగా జైలు అధికారులు తమకు తగినంత సమయం ఇవ్వలేదని తెలిపాడు. జైల్లో ఉన్న ఖైదీ ఎన్నికల్లో పోటీచేయడం భారత్‌లో ఇదే తొలిసారి కాదు. 1989లో శిరోమణి అకాలీదళ్ నేత సిమ్రన్‌జిత్ సింగ్ మాన్ ఎన్నికల్లో పోటీ చేశారు. జైల్లో ఉన్న వ్యక్తి ఎన్నికల్లో విజయం సాధిస్తే మాత్రం వారు ప్రమాణస్వీకారం చేసేందుకు అవకాశం కల్పిస్తారు.

రెండేళ్ల క్రితం వరకు అనామకుడే..

అమృత్‌సర్ జిల్లా అజ్‌నాలా పోలీసులు అమృత్‌పాల్‌సింగ్ అనుచరుడు లవ్‌ప్రీత్ తుపాన్‌ను 2023లో అరెస్టు చేశారు. దీంతో అప్పుడు వందల మంది పోలీస్‌స్టేషన్‌పై దాడిచేశారు. ఈ ఘటనతో అమృత్‌పాల్ పేరు దేశంలో మార్మోగింది. 2022 ఫిబ్రవరి వరకు అతడు ఎవరికీ తెలియని ఓ సాధారణ వ్యక్తి. చాలా కాలం దుబాయిలో ఉన్నాడు. 'వారిస్ పంజాబ్ దే' సంస్థ వ్యవస్థాపకుడు దీప్‌సిద్ధూ మరణంతో అమృత్‌పాల్ ఆ సంస్థకు తానే నాయకుడినని ప్రకటించుకున్నాడు. నాటి నుంచి ఖలిస్థానీ కార్యకలాపాలకు ఏకంగా పంజాబ్‌నే స్థావరంగా ఎంచుకున్నాడు. వేర్పాటువాది జర్నైల్ సింగ్ భింద్రాన్‌వాలా శైలిలోనే అతడు కూడా వ్యవహరిస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తాయి. అజ్‌నాలా ఘటన తర్వాత దాదాపు నెల రోజులు అజ్ఞాతంలో గడిపాడు. చివరికి జర్నైల్ సింగ్ గ్రామమైన రోడెవాల్‌లోని గురుద్వారాలో అతడిని అరెస్టు చేసి డిబ్రూగఢ్ జైలుకు తరలించారు.

# మలుపు తిరిగిన పిఠాపురం రాజకీయం..పవన్ కళ్యాణ్ పేరుతో ముగ్గురు నామినేషన్లు..?



పిఠాపురం.. ఇప్పుడు ఏపీలో ఎక్కడ చూసిన ఈ నియోజకవర్గం గురించే చర్చ సాగుతోంది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. దీంతో పిఠాపురం నియోజకవర్గం ఏపీ రాజకీయాల్లో ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారింది. గత ఎన్నికల్లో పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయిన పవన్ కల్యాణ్ ..వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి చట్టసభల్లో అడుగు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. కూటమి తన గెలుపుకు కలిసి వస్తుందని పవన్ కల్యాణ్ లెక్కలు వేసుకుంటున్నారు. ఇదే సమయంలో అధికార వైసీపీ కూడా మరోసారి పవన్‌ను ఓడించి ఆయనకు రాజకీయంగా చెక్ పెట్టాలని భావిస్తోంది. పవన్‌ను ఓడించడానికి తమ దగ్గరున్న అన్ని అస్త్రాలను బయటకు తీస్తోంది అధికార పార్టీ. పిఠాపురంలో పవన్‌ని ఓడించేందుకు వైసీపీ వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు వచ్చే ఎన్నికల్లో పిఠాపురంలో గెలుపే లక్ష్యంగా పవన్ కల్యాణ్ రంగంలోకి దిగుతున్నారు. ఈక్రమంలోనే పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. పవన్ నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అభిమానులు హాజరయ్యారు. ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురంలో రాజకీయం మరో మలుపు తిరిగింది. పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పేరుతో మూడు నామినేషన్లు దాఖలైందనే వార్త ఇప్పుడు సంచలనంగా మారింది. కోనేటి పవన్ కళ్యాణ్, కొణిదెల పవన్ కళ్యాణ్, కనుమూరి పవన్ కళ్యాణ్ పేర్లతో ఉన్న ఓ పోస్టల్ బ్యాలెట్ ప్రజెంట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత ఆస్తులు ఎన్ని కోట్లో తెలుసా?

హైదరాబాద్: బీజేపీ హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి మాధవీలత ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో హైదరాబాద్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను పలకరిస్తున్నారు. బీజేపీకి ఓటేయాలని కోరుతున్నారు. మరోవైపు, ప్రచారంలో తనదైన శైలిలో దూసుకెళ్తూ బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు. తన ప్రసంగాలతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. అంతేగాక, ప్రత్యర్థులపై మాటల దాడి చేస్తున్నారు. అయితే, ఎంఐఎం కంచుకోటగా ఉన్న హైదరాబాద్ ఎంపీ స్థానంలో పోటీ చేస్తుండటంతో మాధవీలత దేశ వ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకున్నారు. ఎంఐఎం నుంచి సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఆయన కూడా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే, మాధవీలత కూడా ఆయనకు ఏమాత్రం తగ్గకుండా హైదరాబాద్ నియోజకవర్గంలో ప్రచారంలో జోరును పెంచారు. కాగా, తాజాగా నామినేషన్ సందర్భంగా మాధవీలత తన అఫిడవిట్‌లో తన ఆస్తులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణలో అత్యంత ధనిక అభ్యర్థుల్లో ఆమె కూడా ఒకరుగా ఉండటం గమనార్హం. మాధవీలత తన అఫిడవిట్‌లో రూ. 221 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతోతెలంగాణలో అత్యంత ధనిక అభ్యర్థుల్లో ఒకరిగా నిలిచారు. మాధవీలత భర్త కొంపెల్ల విశ్వనాథ్, ముగ్గురు పిల్లలకు సంబంధించి రూ. 165.46 కోట్లు ఆస్తులున్నాయి. కొంపెల్ల దంపతులకు 55.91 స్థిరాస్తులు ఉన్నట్లుగా ఆమె ప్రకటించారు. మొత్తంగా రూ. 221.37 కోట్లు ఉన్నట్లు మాధవీలత పేర్కొన్నారు. బుధవారం తన నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా అఫిడవిట్ లో కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలను వెల్లడించారు. కాగా, ఆమెకు రూ. 90 లక్షల అప్పు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, గత వారం బేగంబజార్‌లో ఐపీసీ సెక్షన్ 295-ఏ కింద ఆమెపై క్రిమినల్ కేసు నమోదైంది. సిద్దిఅంబర్ బాజర్ సర్కిల్ వద్ద ఉన్న మసీదు వద్ద ఊహాజనిత బానం గీసి వదిలినట్లు ఆమెపై ఆరోపణలున్నాయి.

# ఏపీలో ఇప్పటివరకు భారీగా పట్టుబడిన నగదు, మద్యం, బంగారం.. అత్యధికంగా ఎక్కడంటే



అమరావతి : ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి నేటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా రూ. 165.91 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, బంగారం,వెండి, ఉచితాలు, ఇతర వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఓ ప్రకటనలో తెలిపారు.

ఎన్నికల నేపథ్యంలో అడుగడుగునా నిఘా

రాష్ట్రంలో వచ్చేనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపర్చే నగదు, లిక్కర్, డ్రగ్స్, బంగారం, వెండి, ఇతర వస్తువుల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాను ఉంచామన్నారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రంలోని పలు చెక్ పోస్టుల ద్వారా, పోలీస్, ఎక్సైజ్, ఇన్కమ్ ట్యాక్సు, ఫారెస్టు, ఈడి, ఎన్సీబి, ఆర్పిఎఫ్, కస్టమ్స్ తదితర 20ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలతో ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమరవాణాపై నిరంతరం నిఘా పెట్టామన్నారు.

ఎన్నికల సమయంలో భారీగా పట్టుబడిన నగదు, వస్తువుల విలువ ఇదే

ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి నేటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా రూ. 165.91 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, బంగారం, వెండి, ఉచితాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో కేవలం గత 24 గంటల్లోనే రూ. 8.65 కోట్ల విలువైన అక్రమ రవాణా ఆస్తులను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. నేటి వరకూ స్వాదీనం చేసుకున్న మొత్తం రూ. 165.91 కోట్ల విలువన్నారు.

అత్యధికంగా అనంతపూర్ లో.. అత్యల్పంగా ఇక్కడే

అత్యధిక మొత్తం రూ. 30.66 కోట్లు అనంతపూర్ పార్లమెంటరీ నియోజక వర్గంలోనూ, అత్యల్పంగా రూ. 1.15 కోట్లు నర్సాపురం పార్లమెంటరీ నియోజక వర్గంలోను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. నేటి వరకూ స్వాదీనం చేసుకున్న మొత్తం సొమ్ములో రూ. 36.89 కోట్లు నగదు, రూ. 20.32 కోట్ల విలువైన 6,62,402.65 లీటర్ల లిక్కరు, రూ. 2.78 కోట్ల విలువైన 52,28,218.94 గ్రాముల డ్రగ్స్, రూ. 91.26 కోట్ల విలువైన 14,73,734.46 గ్రాముల బంగారం, వెండి ఉన్నాయన్నారు.

ఎన్నికలు ముగిసేవరకు నిఘా

రూ. 2.90 కోట్ల విలువైన 4,88,557 ఉచితాలు మరియు రూ. 11.74 కోట్ల విలువైన 11,27,451.07 ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిరంతరాయంగా ఎన్నికలు ముగిసే వరకు నిఘా కొనసాగుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు.

# జగన్ సంచలనం..వైఎస్ భారతికి కీలక బాధ్యతలు



అమరావతి : వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ అధినేత జగన్ బరిలోకి దిగుతున్నారు. దీనిలో భాగంగానే 175కు 175 నియోజకవర్గాలు గెలవడమే టార్గెట్‌గా పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే సిద్ధం పేరిట సీఎం జగన్ ఎన్నికల ప్రచారానికి తెర లేపారు. సిద్ధం పేరిట నాలుగు సభలను నిర్వహించిన జగన్.. ఆ వెంటనే మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల ముందు జగన్ నిర్వహించిన ఈ రెండు కార్యక్రమాలు కూడా సూపర్ హిట్ అయ్యాయి. ఈ రెండు కార్యక్రమాలకు పార్టీ ఊహించిన దాని కంటే ఎక్కువ స్పందన లభించింది. దీంతో మూడో విడత ప్రచారానికి సీఎం జగన్ సిద్ధమవుతున్నారు. పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేసిన వెంటనే మూడో విడత ప్రచారానికి జగన్ రెడీ అవుతున్నారు. రోజుకు మూడు నుంచి నాలుగు నియోజకవర్గాల్లో పర్యటించేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉంటే గురువారం సొంత నియోజకవర్గంలో సీఎం జగన్ పర్యటించారు. భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి జగన్ ప్రసంగించారు. అనంతరం భారీ ర్యాలీ ద్వారా నామినేషన్ దాఖలు చేశారు. జగన్ నియోజకవర్గాల పర్యటనలో ఉంటారు కాబట్టి పులివెందులలో ఆయన భార్య వైఎస్ భారతి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. స్థానిక వైసీపీ నేతలతో కలిసి వైస్ భారతి ఎన్నికల ప్రచారం చేయనున్నారు. వైఎస్ భారతికి ఎన్నికల ప్రచారం నిర్వహించడం కొత్తేం కాదు. 2014, 2019 ఎన్నికలలో కూడా పులివెందులలో ఎన్నికల ప్రచార బాధ్యతలు చేపట్టారు. పులివెందులతో పాటు, కడప పార్లమెంట్ పరిధిలోనూ పలు నియోజకవర్గాలలో భారతి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. గత ఎన్నికల్లో జగన్‌పై పోటీ చేసిన టీడీపీ నేత సతీష్ రెడ్డి వైసీపీలో చేరి పార్టీ తరుఫున ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు వైఎస్ కుటుంబ సభ్యులు సైతం జగన్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి రెడీ అవుతున్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం: బండి సంజయ్ సహా చివరి రోజు నామినేషన్లు వేసింది వీరే



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో నామినేషన్ల ఘట్టం ముగిసింది. చివరి రోజైన గురువారంనాడు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. కరీంనగర్ లోక్‌సభ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో కలిసి కలెక్టరేట్‌కు చేరుకుని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఎస్?ఆర్?ఆర్? కళాశాల నుంచి టవర్ సర్కిల్ వరకూ భారీ రోడ్‌షో నిర్వహించారు. మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని.. నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని ఖావడం కాయమని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఇక, పెద్దపల్లి లోక్‌సభ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. పెద్దపల్లిలో గడ్డం వెంకటస్వామి కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆయన ప్రజలు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి బీజేపీ నుంచి ధర్మపురి అరవింద్ మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ దామీ, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ నామినేషన్‌లో పాల్గొన్నారు. బీజేపీకి గుజరాత్‌లో ఒకస్థానం ఏకగ్రీవమైందని, ఇంకా 399 సీట్లే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని పుష్కర్‌సింగ్ థామి పిలుపునిచ్చారు. మరోవైపు, అధికార కాంగ్రెస్ పార్టీ తరపున ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రామసహాయం రఘురామిరెడ్డి ఖమ్మం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ అందజేశారు. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. గత బీఆర్?ఎస్? ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని విమర్శించారు. దేశానికి కాంగ్రెస్ అవసరం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెదక్ లోక్‌సభ స్థానానికి బీఆర్?ఎస్? అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. మాజీ మంత్రి హరీశ్? రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, వంటేరు ప్రతాపరెడ్డితో కలిసి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ధ్యాన్ చంద్ చౌరస్తా నుంచి రాందాస్ చౌరస్తా వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. మహబూబ్?నగర్ లోక్‌సభ స్థానానికి బీఆర్?ఎస్? అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నామినేషన్ల పర్వం ముగియడంతో అధికారులు శుక్రవారం నుంచి వాటిని పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉప సంహరణకు ఏప్రిల్ 29 వరకు అవకాశం ఉంది. మే 13న కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికతో పాటు 17 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# భీమవరం పట్టణాన్ని సుమారు 130 కోట్లతో అభివృద్ధి చేశాం....

## కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షల లీటర్లకు పెంచాం...

## 2053 లక్ష్యంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సౌకర్యాలకు చర్యలు తీసుకున్నాం...

## అండర్ టన్నెల్స్ తో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాం:ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం,ఏప్రియల్ 26 : భీమవరం పట్టణాన్ని 2019 నుండి 2024 వరకు ఈ 58 నెలల కాలంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పట్టణంలోని ఒకటి, రెండు, నాలుగు, ఐదు వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణంలో సుమారు 130 కోట్లకు పైబడి నిధులతో రోడ్లు, డ్రైనేజీలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి వార్డులో కూడా తాను చేసిన అభివృద్ధి కనిపిస్తుందని తెలిపారు. అంతేకాకుండా పట్టణానికి ప్రతిరోజు కోటి లీటర్ల మంచినీరు ప్రజలకు సరఫరా చేస్తుండగా, దీని సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షల లీటర్ల వరకు పెంచడం జరిగింది అన్నారు. ఈ విధానంతో రాబోయే రోజుల్లో భీమవరం పట్టణంలో 24 గంటల పాటు త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అదే మాదిరిగా 2053 సంవత్సరం నాటికి పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని అమృత పథకం మూడో విడతగా 48 కోట్ల నిధులను మంజూరు చేయించి త్రాగునీటికి సంబంధించి ప్రణాళికను



సిద్ధం చేయడం జరిగిందన్నారు. పట్టణంలో రైల్వే గేటు ఉన్న ప్రతి చోట కూడా అండర్ టన్నెల్స్ ను నిర్మించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపామని వెల్లడించారు. అదే కోవలో ఈ 58 నాల కాలంలో భీమవరంలో ప్రత్యేకంగా భూమిని సేకరించి సుమారు 8 వేల మందికి పైబడి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ముఖ్యంగా విస్సాకోడేరు జగనన్న లేఅవుట్లో లబ్ధిదారులు పెద్ద ఎత్తున గృహాలను నిర్మించుకుంటున్నారని తెలిపారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో బైపాస్ రోడ్ లో ఉన్న రైల్వే గేట్ వద్ద, వీరవాసరం, నరిసింహపురం, కోడవల్లి రైల్వే గేట్ వద్ద అండర్ టన్నెల్స్ ను కూడా నిర్మించడానికి తన ప్రతిపాదనపై రైల్వే ఉన్నత అధికారులు ఇటీవలే ఆ గేట్లను ఇన్స్పెక్షన్ చేయడం జరిగిందన్నారు. ఇలా భీమవరం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న తనకు ఎన్నికలలో ప్రజలు మరోసారి అఖండ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర యువత నాయకులు గ్రంధి రవితేజ, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, ముత్యాల బాబులు, రామిశెట్టి జయ సూర్య, పాలవెల్లి మంగ, పేరిచర్ల సత్యనారాయణ రాజు, కృష్ణంరాజు , అల్లూరి రాజేష్ నాగవల్లి, గాదిరాజు రామరాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, పేరిచర్ల విజయ నరసింహారాజు, తిరుమాని ఏడుకొండలు, కోమటి రాంబాబు, కలిదిండి ఫణి, జల్లా కొండయ్య, మద్దాల సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ఓ అద్భుతం



మండపేట:మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ఓ అద్భుతమని, ఆ పథకా లన్నీ నిరుపేదలు, యువతకు ఎంతోగానో ఉపయోగపడుతాయని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పెద్ద కుమార్తె మణిమంజరి తెలిపారు. మహాశక్తి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె 4,5 వార్డులలో పర్యటించారు. మణి మంజరి కి వార్డు కౌన్సిలర్ గుండు రామ తులసి వీర తాతరాజు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె జనసేన,బీజేపీ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా శక్తి టీంతో కలిసి వార్డులలో ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎవరు అధైర్య పడొద్దని పేర్కొన్నారు. మరి కొన్ని రోజుల్లోనే తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అందరికి మంచి రోజులు వస్తాయని పేర్కొన్నారు. ఆమె కొండంత ధైర్యాన్ని ఇస్తున్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తన తండ్రి వేగుళ్ళను, ఎంపీగా గంటి హరీష్ మాధూర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అనంతరం మణిమంజరి మాట్లాడుతూ నిరుపేద తల్లిదండ్రులందరూ తమ పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయి చేరాలని ఎన్నో కలలు కంటున్నారని పేర్కొన్నారు. కాగా గత ఐదేళ్లుగా ఆ కలలకు సాకారం దాల్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరైతే తమ పిల్లలు బాగా చదువుకున్నారని ఇప్పటికే కొన్ని నెలలు గడించిపోయిందమ్మా.తమ కు ఇల్లు వద్దని.తమ పిల్లలకి ఉద్యోగాలు వస్తే చాలమ్మా అంటూ ఎంతో ఆవేదనతో వారి బాధను తనతో పంచుకుంటున్నారని తెలిపారు. యువత భవిష్యత్ బాగుపరచాలన్న మంచి ఉద్దేశంతోనే నారా చంద్రబాబునాయుడు టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువత కోసం 20 లక్షల ఉద్యోగ అవకాశాలను తీసుకురానున్నట్లు చెప్పారు. అలాగే యువతులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి కింద నెలకి రూ.3 వేల చొప్పున ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి



రాయల్ జర్నలిజం,భీమవరం,ఏప్రియల్ 26 రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు కూడా సుఖశాంతులతో ఉండేలా అల్లా దీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ షేక్ రబ్బాని, అన్సారి, పాషా, జాఫర్ పాషా, ఇమాముద్దీన్ పాల్గొన్నారు.

# కార్పెంటర్స్‌ను ఆదుకుంటాం: గూడూరి ఉమా బాల

భీమవరం,ఏప్రియల్ 26 :కార్పెంటర్స్ ని (వడ్రంగిపనివారి) అన్ని విధాల ఆదుకుంటామని నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. స్థానిక ఏఎంసి ఎదురుగా ఉన్న వీరవల్లి సీతారామలక్ష్మి నగర్లో గురువారం సాయంత్రం అభ్యుదయ కార్పెంటర్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తో పాటు ఎంపీ అభ్యర్థి ఉమాబాల గారు హాజరయ్యారు.ముందుగా యూనియన్ తాము పని చేసే సమయంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నామని దీంతో మా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని ఆదుకోవాలని కోరారు.అలాగే ఇప్పుడు ఉన్న సంఘ భవనం చిన్నది కావడంతో తమ యూనియన్ సమావేశాలకు సరిపోవట్లేదని సంఘ భవనంపై నిర్మించేకునే విధంగా సహకరించాలని యూనియన్ నాయకులు కోరారు.



దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్,ఎంపీ అభ్యర్థి ఉమాబాల తప్పకుండా రానున్న రోజుల్లో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య,ఏఎంసీ చైర్మన్ తిరుమని ఏడుకొండలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం కమ్యూనిటీ వైఎస్సార్ ఎంపి అభ్యర్థి ఉమాబాలకు మద్దతు




భీమవరం,ఏప్రియల్ 26 21వ వార్డుకు చిన మసీద్ కి చెందిన ముస్లిం నాయకులు శుక్రవారం వైయస్సార్సీపి సీనియర్ నాయకులు గుంటి ప్రభువు ఆధ్వర్యంలో నరసాపురం వైఎస్సార్ ఎంపి అభ్యర్థి గూడూరి ఉమాబాలను కలిసి మద్దతు తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముస్లింలకు, మైనార్టీ లకు ఎస్సీ బిసి లకు పెద్ద పీట వేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కి మద్దతు ప్రకటిస్తున్నట్లు, ఎన్నికల్లో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఎంపి అభ్యర్థి ఉమాబాలను గెలిపించుకుంటామని అన్నారు. ఉమాబాల వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మన అధినేత జగన్ ఎప్పుడు సామాన్య పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారని తెలిపారు. వైసిపిని గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆమె కోరారు.

# తగు రక్షణ చర్యలు చేపట్టాలి : జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి

భీమవరం,ఏప్రియల్ 26 (రాయల్ జర్నలిజం):ఈ ఏడాది వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున కార్మికులు, అనుబంధ పని వారు యాజమాన్యం తగు రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆంధ్రప్రదేశ్ విపత్తు నివారణ సంస్థ హెచ్చరికలకు అనుగుణంగా జిల్లా కార్మిక శాఖ దుకాణాలు, సంస్థలలో పనిచేసే వారికి, ఫ్యాక్టరీలు, భవన నిర్మాణం, కర్మాగారాలలో పనిచేసే కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేయడం జరిగింది. వాతావరణం పరిస్థితులకు అనుగుణంగా కార్మికులు, ఉద్యోగుల పని గంటలను రీ-షెడ్యూలింగ్ చేయాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు తగ్గేవరకు ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతి పనివారు, ఇతర ఉద్యోగుల ఆరోగ్య సమస్యలను క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ద్రవాలు, అత్యవసర మందులు, ఎమర్జెన్సీ ఐస్ ప్యాక్లు మరియు హిట్ ఇల్నల్ ప్రివెంటివ్ మెటీరియల్స్, ప్రథమ చికిత్స వస్తు సామగ్రిని, తగినంత సంఖ్యలో విశ్రాంతి స్థలాలను మరియు %ఎ=×% కేసుల ముందస్తు నిర్వహణతో అంబులెన్స్ సౌకర్యాన్ని కార్మికులందరికీ అందించాలన్నారు. వేడి తరంగాల ఎక్కువగా వెలువడే మధ్యాహ్నం 12.00 గం.ల నుండి సాయంత్రం 4.00 గం.ల మధ్య బహిరంగ కార్మికుల పని షెడ్యూల్ ను మార్పు చేయాలని కోరారు. అధిక ఉష్ణోగ్రతల సమయంలో తీసుకోవలసిన రక్షణ చర్యల, కార్మికులలో డీహైడ్రేషన్ ను నివారించే చర్యలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎక్కువ రిస్క్ ఉన్న అవుట్ డోర్ వర్కర్లను గుర్తించి హై-రిస్క్ రోజులలో ప్రధార కార్యక్రమాలను



నిర్వహించడానికి %×వీణ% లేదా హీట్ ఐలాండ్ మ్యాప్ నుండి రేడియేషన్ మ్యాప్ కప్పబడి ఉండే నిర్మాణ స్థలాల మ్యాప్ తో మరియు అవుట్డోర్ వర్క్ స్పాట్లను ఉపయోగించాలన్నారు. అన్ని ప్రామాణిక ఆరోగ్య చికిత్స ప్రోటోకాల్ ను అనుసరించాలన్నారు. వేడి సంబంధిత వ్యాధుల నివారణకు సంబంధించిన పోస్టర్లను తప్పనిసరిగా ప్రాంగణంలో ప్రదర్శించాలన్నారు. ఇతర రాష్ట్రాల వలసకార్మికులు మరియు ఉద్యోగులకు సంబంధించి ఉపాధి నియంత్రణ మరియు సేవా నిబంధనలు చట్టం నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చేస్తూ, ఇతర రాష్ట్రాల ఉద్యోగులకు వారికీ సంబంధించి అన్ని రకాల రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీలు, భవన మరియు ఇతర నిర్మాణ రంగాలలో పనిచేసే కార్మికులు, కర్మాగారాల్లో పనిచేసే కార్మికుల పట్ల సంబంధిత యాజమాన్యం శ్రద్ధతో నిబంధనలను పాటించి వారిని అధిక ఉష్ణోగ్రత నుండి కాపాడుటకు విస్తృత చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా కార్మిక శాఖ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

# పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం



నర్సాపురం,ఏప్రియల్ 26 : బస్టాండ్ ఎదురుగా ఉన్న అమ్మవారి దేవాలయం వద్ద ఈరోజు అన్న సమారాధన కార్యక్రమం జరిగింది ఈ దేవాలయంలో సుమారు వారానికి ఒకసారి అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుంది. ఈ అన్న సమారాధన కార్యక్రమం బొడ్డు భగవాన్ ఆధ్వర్యంలో జరుగుతుంది.ఈరోజు అన్న సమాధాన కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది పేదలకు భోజనాలు ఏర్పాటు చేశారు .

# పిఠాపురం బరిలో చెప్పులు కుట్టే వ్యక్తి



అమరావతి : పిఠాపురంలో చెప్పులు కుట్టే వ్యక్తి ఏడిద భాస్కరరావు ఎన్నికల బరిలో నిలిచారు. నిన్న ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఇంటర్ వరకు చదివిన భాస్కరరావు స్థానిక ప్రభుత్వ కాలేజీ వద్ద చెప్పులు కుడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పాదరక్షలు కుడుతూనే ఎంఏ రాజనీతిశాస్త్రంపై అధ్య యనం చేయడం విశేషం. ఆయన వద్ద రూ.20 వేల నగదు మాత్రమే ఉంది.పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

# ఆశీర్వదించండి ఆలోచించి ఓటు వేయండి



నర్సాపురం,ఏప్రియల్ 26 (రాయల్ జర్నలిజం ): ముదునూరి శారద వాణి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శారద వాణి మాట్లాడుతూ నర్సాపురం నడి బొడ్డున ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని బస్టాండ్ ను రూ.4.8 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు దే అన్నారు .ఈ ఐదు సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధికి ప్రసాద్ రాజు నిరంతరం శ్రమించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు . అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా భావించి పనిచేస్తున్న నా భర్త ను గెలిపించండి అని ముదునూరి శారదా వాణి అన్నారు . ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటికి / తిరుగుతూ ఆశీర్వదించండి.. ఆలోచించి ఓటు వేయండి.అని ఓటర్లను కోరారు .నర్సాపురం టౌన్ 3వ వార్డ్ లో ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరి శారదా వాణి ఆమె వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జై ఆంధ్ర ( జై భారత్ ) జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పాడ రామకృష్ణ సేవలు అభినందనీయం: నారాయణరావు



విజయనగరం : జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( జై భారత్ ) జాతీయ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఉప్పాడ రామకృష్ణ సేవలు అభినందనీయ మని ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ నారాయణ రావు అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ కష్టజీవి అని ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి అని ఆయన సేవలు అభినందనీయమని అన్నారు. సమాజానికి తన వంతు సేవ చేయాలని సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని ఆయన కొనియాడారు . ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన పుష్పగుచ్ఛం అందించి రామకృష్ణా ను అభినందించారు .

# Vande Bharat Express From Delhi to Ayodhya Ram Mandir



Vande Bharat Express From Delhi to Ayodhya Ram Mandir: Inaugurated by Prime Minister Narendra Modi on December 30, 2023, the new Anand Vihar-Ayodhya Vande Bharat Express started operations from January 4, 2024. This new train seeks to enhance the connectivity between the national capital and Ayodhya, particularly after Ram Mandir Pran Pratistha.According to the Railways, the Anand Vihar-Ayodhya Vande Bharat Express will operate six days a week. As per the new timing, the train would depart from Anand Vihar Terminal at 6:10 AM and would reach Ayodhya Dham Junction at 2:30 PM.Anand Vihar (Delhi)-Ayodhya Vande Bharat Express: Check Route, Timing According to the Indian Railways, the train would cover Kanpur Central and Lucknow's Charbagh railway station, before terminating the journey at Ayodhya. The train will have stoppage at both Kanpur Central and Charbagh railway stations. The train will then reach Kanpur Central at 11 AM and Charbagh at 12:25 PM.While returning, the train will depart from Ayodhya Dham junction at 3:20 pm and would reach Anand Vihar Terminal at 11:40 pm.22426/22425 Anand Vihar Terminal - Ayodhya Vande Bharat: Check Full Schedule Train numbers 22426 (Anand Vihar Terminal-Ayodhya Cantt Vande Bharat Express) and 22425 (Ayodhya Cantt-Anand Vihar Terminal) will operate six days a week, excluding Wednesdays.Train number 22426 Ayodhya-Anand Vihar Vande Bharat Express will reach Ayodhya Cantt station at 2:30 pm, with stops at Kanpur Central and Lucknow, completing the journey in 8 hours and 20 minutes.Train number 22425 Ayodhya-Anand Vihar Vande Bharat Express will depart from Ayodhya Cantt station at 3:20 pm, arriving at Anand Vihar Terminal at 11:40 pm, covering the distance in 8 hours and 20 minutes.Anand Vihar-Ayodhya Vande Bharat Express: Check Ticket PricesFrom Ayodhya to Delhi, the general ticket prices for 22425 Vande Bharat Express are Rs. 1570.00 for AC Chair car (CC) and Rs. 2915.00 for Executive Chair Car (EC). However, the Tatkal Tickets from Ayodhya to Delhi are Rs. 1805.00 for AC Chair car (CC) and Rs. 3440.00 for Executive Chair Car (EC).From Delhi to Ayodhya, the general ticket prices for the 22426 Vande Bharat Express are Rs. 1625.00 for AC Chair car (CC) and Rs. 2965.00 for Executive Chair Car (EC). Tatkal Tickets from Delhi to Ayodhya can be purchased at Rs. 1860.00 for AC Chair car (CC) and Rs. 3490.00 for Executive Chair Car (EC).

# Ocean cleaning awareness campaign held in Chennai

Chennai (Tamil Nadu) : An ocean cleaning awareness campaign was held in Chennai on the theme 'Swim for the Ocean, Save the Ocean', where three children, Thaaragai (9), Nishvik (7) and Kavi Ashvathan (14) swam from Chennai Neelankarai to Marina Beach.Meanwhile, the Indian Council of Agricultural Research (ICAR)-Central Marine Fisheries Research Institute (CMFRI) is set to offer lessons on marine biodiversity and the environment to postgraduate students, researchers and academicians, recognising its crucial role in ensuring the health of oceans for the well-being of future generations. A five-day training course on Know Your biodiversity-and-environment"Marine Biodiversity and Environment (MARBIE) will be held from February 5 to 9 at the institute."It will offer a deeper understanding on marine biodiversity, taxonomy, ecosystem functions, and environmental challenges, and develop skills and tools for assessing, managing and conserving marine resources. A range of topics, including coral reef diversity, marine mammal conservation, marine fish identification, mapping spatial distribution of marine resources, marine environmental quality assessment, sea turtle conservation, and tackling marine debris," the Media Cell of CMFRI said.Hands-on practical sessions and field visits will be offered during the programme.In the face of mounting threats, including climate change and pollution, understanding and protecting marine biodiversity is crucial in ensuring global food security and mitigating climate change, said Dr A Gopala krishnan, Director of the CMFRI. Interested participants can register online using a Google form given at the CMFRI website (www.cmfri.org.in) on or before January 29. A maximum of 30 participants will be accommodated. Dr Miriam Paul Sreeram is the Course Convener. Phone- 8301048849, Media Cell of CMFRI added.

# US strikes Iran-backed targets in Iraq after forces wounded

